## సచివాలయాలపై రెవెన్యూకే పెత్తనం

(మొదటి పేజీ తరువాయి)

మరెన్నో అంశాల్లో ప్రజలకు సహకారం అందించేందుకు ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల వ్యవస్థ రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల మధ్య అగాథం పెంచింది. ముఖ్యంగా సచివాయాలపై ఎవరి పెత్తనం ఉండాలన్న విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్ణయాలు మార్చుకుంటూ వెళ్లడంతో ఈ వ్యవహారం క్లిష్టంగా మారిపోయింది. గ్రామ సచివాలయాల్లో ఇప్పటివరకూ పంచాయతీ కార్యదర్శులకు అధికారాలు ఉండగా.. ఇప్పుడు ఆ అధికారాన్ని వీఆర్వోలకు మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంచలనం రేపుతోంది.

**సచివాలయాల బాధ్యత ఇక వీఆర్వోలకే**

ఏపీ గ్రామ సచివాలయాల్లో ఉద్యోగులకు జీతభత్యాల నుంచి అన్ని అధికారాలను స్థానిక వీఆర్వోలకు కట్టబెడుతూ గ్రామ సచివాలయాల శాఖ తాజాగా జీవో నంబర్ 2 జారీ చేసింది. దీంతో సచివాలయాల్లో ఇప్పటివరకూ అధికారం చెలాయించిన పంచాయతీ కార్యదర్శులు ఇక నామమాత్రంగా మారిపోయారు. ఇక తమ శాఖ రెవెన్యూ పరిధిలో ఉన్న వీఆర్వోలతో నడుస్తుందనేలా సచివాలయాలశాఖ జారీ చేసిన ఆదేశాలు ఇప్పుడు సంచలనం రేపుతున్నాయి. తాజాగా సచివాలయాల డీడీవో అధికారాలు ఎవరికి ఉండాలన్న అంశంపై ప్రభుత్వం ఓ సర్వే నిర్వహించింది. ఇందులో ఉద్యోగులు అన్ని పథకాల మీద పట్టు ఉండి, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన డిజిటల్ అసిస్టెంట్‌కు ఇస్తే బావుంటుందని ఎక్కువగా సూచించారు. మరికొందరు పంచాయతీ కార్యదర్శులకే ఈ అధికారం ఇవ్వాలని కోరారు. ఇంకొందరు వీఆర్వోకు డీడీవో అధికారాలు ఇవ్వాలని ప్రభుత్వానికి చెప్పారు. చివరికి ప్రభుత్వం వీఆర్వోలకే డీడీవో అధికారాలు కట్టబెట్టింది.

**వీఆర్వోలకు పెత్తనంపై సెక్రటరీల్లో ఆగ్రహం**

గ్రామ సచివాలయాలపై వీఆర్వోలకు పెత్తనం ఇస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పంచాయతీ కార్యదర్శులు మండిపడుతున్నారు. సచివాలయాల్లో ప్రభుత్వం నియమించిన కార్యదర్శులంతా ఉన్నత విద్యావంతులు. వీరి కనీస విద్యార్హత డిగ్రీ. పీజీలు, ఇంజనీరింగ్, ఎంబీఏలు చదివిన వారు కూడా ఉన్నారు. కానీ వీఆర్వో ఉద్యోగ నియామకాల్లో విద్యార్హత ఇంటర్. అందులోనూ డిగ్రీ చదివిన వారు ఉన్నారు. కానీ ఎక్కువ పంచాయతీల్లో టెన్త్ విద్యార్హతతో వీఆర్ఏ ఉద్యోగం సంపాదించి ప్రమోషన్లతో వీఆర్వో అయిన వారు ఉన్నారు. ఇప్పుడు సచివాలయాలపై వీఆర్వోలకు పెత్తనం ఇవ్వడాన్ని కార్యదర్శులు జీర్ణించుకోలేని పరిస్థితి.

**ఇక వీరంతా ఉత్సవ విగ్రహాలే**

ప్రస్తుతం ఏపీలో పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ పంచాయతీ పాలన సెక్రటరీ, పంచాయతీరాజ్ ఈవో, డీఎల్ పీవో, డీపీవో స్థాయిల్లో ఉంది. సంక్షేమ పథకాలు, ఇతర పౌర సేవలన్నీ సచివాలయాలకు వెళ్లిపోయాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో అభివృద్ధి పనులు మాత్రమే వీరికి మిగిలాయి. సచివాలయాలపై కార్యదర్శులకే కాదు సర్పంచ్‌లకూ పెత్తనం లేకుండా పోయింది. దీంతో ఈవోపీఆర్డీ, డీఎల్పీవో, డీపీవో ఆఫీసుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. క్రమంగా ఈ పోస్టులన్నీ ఉత్సవ విగ్రహాలుగా మారిపోనున్నాయి. సర్పంచ్‌లు కూడా గ్రామ సభల్లో పథకాల లబ్దిదారుల ఎంపికలో కేవలం అధ్యక్షులుగా మాత్రమే ఉంటారు.. వీరికి ఎలాంటి అధికారం ఉండదు. అలాగే మండల స్థాయిలో ఎంపీడీవో, జిల్లా స్థాయిలో జడ్పీ సీఈవోలు కూడా నామమాత్రంగా మారిపోనున్నారు. ప్రస్తుతం పంచాయతీ సెక్రటరీకి జీతమిచ్చే అధికారం ఎంపీడీవోకి ఉండగా.. ఈ పదవిని పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా మార్చనున్నారు. అప్పుడు ఎంపీడీవోకి కూడా పెద్దగా పని ఉండదు. ఆయనపై ఉండే జడ్పీ సీఈవో కూడా ఖాళీగా మారడం ఖాయం.

## రాష్ట్రంలో మద్యం పాలసీ మారుతోందా..?

(మొదటి పేజీ తరువాయి)

గడిచిన ఆర్థిక సంవత్సరంలో 17600 కోట్లను ప్రభుత్వం మద్యం అమ్మకాల ద్వారా ఆర్జించింది. ఈ బడ్జెట్లో మద్యం ద్వారా సమీకరించే ఆదాయాన్ని రూ.20 వేల కోట్లకు పెంచడంతో.. మద్యం విషయంలో ప్రభుత్వ పాలసీ మారుతోందా? అనే చర్చ సాగుతోంది.

## రేపటి నుండి మాస్క్‌పై రూల్స్ కఠినంగా ఉంటాయి... ఆత్మకూరు డీఎస్పీ.వెంకటేశ్వరరావు

ఆత్మకూరు (ఇది నిజం ప్రతినిధి ) పట్టణంలో గత 3 రోజుల నుండి కరోనా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీస్ శాఖ ఈరోజు మున్సిపల్ బస్టాండ్ లో వినూత్న తరహాలో తమ కార్యక్రమం నిర్వహించారు.. మాస్కు ధరించకుండా వెళ్తున్న వారిని ఆపి ఆత్మకూరు డిఎస్పి%వీ%. వెంకటేశ్వరరావు తానే స్వయంగా వారికి మాస్కులు తగిలించి మరీ పంపారు.. మూడు రోజుల నుంచి అవగాహన నిర్వహించిన తమ శాఖ రేపటినుండి మాస్కుల విషయంలో కఠినంగా ఉంటుందని ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు..ఆత్మకూరు పట్టణంలో బయట తిరిగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు ధరించి తిరగాలని లేకపోతే వారికి భారీ జరిమానా విధిస్తామని తెలిపారు.ఆత్మకూరు %ఐుూ% వెంకటేశ్వరావు తోపాటు ఆత్మకూర్ ఎస్ ఐ లు రవి నాయక్ సంతోష్ కుమార్ రెడ్డి లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని కరోనా వైరస్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.. ఈ సందర్భంగా మున్సిపల్ బస్టాండ్ ప్రాంతంలో పాదచారులకు, ప్రజలకు ,ఆటో స్టాండ్ వర్కర్లకు మాస్కు పై అవగాహన కల్పించారు...



# రెండు బైకులు ఢీ..ఇద్దరికి తీవ్రగాయాలు

కావలి, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:కావలి పట్టణం ట్రంకు రోడ్డు లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎదురు ఎదురుగా బైకును ఢీకొన్న సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరక ఆర్టీసీ కూడలి వద్ద యూ టర్న్ తీసుకున్న స్కూటర్ను వేగంగా వచ్చి బైకు ఢీ కొనడంతో కావలి పట్టణం రామ్మూర్తి పేటకు చెందిన కోటారెడ్డి, కావలి రూరల్ మండలం కు చెందిన నతీష్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘటనే ఆయన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం . ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు రక్తపు మడుగులో రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్నారు . ప్రమాదం జరిగిన వెంటనే అక్కడున్న స్థానికులు గుమిగూడి ఆర్తనాదాలు చేస్తున్న ఆ క్షతగాత్రులను సెల్ఫోన్లో బంధిస్తున్నారు తప్ప అంబులెన్స్ కి ఫోన్ చేయాలన్నా జ్ఞానం లేని పరిస్థితి అదే దారిలో షాపు ప్రారంభోత్సవానికి వెళుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గమనించి వెంటనే కారు ఆపి క్షతగాత్రులను తన కారులో ఎక్కించుకుని సమీపంలోని ప్రవీణ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేర్పించారు వెంటనే డాక్టర్ ప్రవీణ్ ను సంప్రదించి ప్రథమ చికిత్స అయ్యేవరకు హాస్పిటల్లోనే క్షతగాత్రుల వెంటే ఉన్నారు . స్వయంగా ఎమ్మెల్యే రామిరెడ్డి వారి



ఫోన్లలో ఉన్న నంబర్ల ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు క్షత గాత్రులు పట్ల ఎమ్మెల్యే చూపించిన మానవత్వం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇద్దరు యువకుల్లో ఒక యువకుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

## మాస్కు లేకుంటే జరిమానా తప్పదు .. సిఐ శ్రీనివాసరావు



కావలి, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తున్న తరుణంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా మాస్కులు ధరించడం, శానిటైజర్లు ఉపయోగించడం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ భాస్కర్ భూషణ్ ఆదేశాల మేరకు 1వ పట్టణ సిఐ శ్రీనివాసరావు సోమవారం పట్టణంలోని వాహనదారులకు మాస్కు ధరించకుండా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులను నిలిపి ఆయనే స్వయంగా మాస్కులు అందించి జాగ్రత్తలు వహించాలని, తొలి సారి కావడంతో హెచ్చరించి వదిలేస్తున్నట్లు, మరోసారి ఇలా జరిగితే భారీ జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం ప్రారంభం





నెల్లూరు, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలోని కలెక్టర్ భవనంలో సోమవారం జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి శ్రీ కె.వి. ఎన్.చక్రధర్ బాబు.., జిల్లా ఎస్పీ శ్రీ భాస్కర్ భూషణ్ తో కలిసి.., నూతనంగా అభివృద్ధి చేసిన శ్రీ ఎన్.ఆర్.శంకరణ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ ) శ్రీ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ( ఆసరా) టి.బాపిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీ దినేష్ కుమార్, గూడూరు సబ్ కలెక్టర్ శ్రీ ఆర్.గోపాల కృష్ణ, డి.ఎఫ్.ఓ శ్రీ షణ్ముక్ కుమార్, డి.ఆర్.ఓ శ్రీ ఓబులేశు, కలెక్టరేట్ ఎ.ఓ, పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం ఒక్కఅడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి

డా. ముచ్చుకోట సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక

అనంతపురం, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:గత సంవత్సరం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) 52 విశ్వవిద్యాలయాలు, దేశవ్యాప్తంగా ఎనిమిది కళాశాలలతో సహా 60 విద్యా సంస్థలకు స్వయంప్రతిపత్తి హోదాను ఇచ్చింది. స్వయంప్రతిపత్తి నిజంగా అర్థం ఏమిటి? మెరుగైన కోర్సుల అమలు అంటే? మరింత జవాబుదారీతనం? లేదా ఇది ఫీజు పెంపుకు దారితీస్తుంది మరియు విశేష మరియు బలహీన విద్యార్థులను వేరు చేస్తుంది అని చాల అటానమస్ కళాశాలల్లో విద్య ప్రమాణాలు తగ్గిపోయాయి. సమాన విద్యావకాశాలు అనేది ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో ఉ ఒడదు స్వయంప్రతిపత్త సంస్థగా ఉండటం విద్యార్థుల విద్యా జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనేది చూసినట్లయితే విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారనుంది. ప్రైవేటు విశ్వవిద్యాలయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టడి చేయలేక పోయాయి. గత సంవత్సరం కరోనా ఉదృతి సమయంలో ప్రవేశ పరీక్షలు నిర్వహించి జులై నెలలో అడ్మిషన్లు జరిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ప్రవేశ ప్రకటనలు లేక పోయిన ఇక్కడ మాత్రం ఆన్లైన్లో అడ్మిషన్ ప్రక్రియ చేపట్టి అందినకాడికి దోచుకున్నారు. విద్యార్థులు వారి తల్లితండ్రులు అసలు విద్య సంవత్సరము ఉ ఒడదేమో అని ఇలాంటి కళాశాలల్లో చేర్పించారు. మా కళాశాలల్లో చేరిన విద్యార్థులకు మొదటి విడతగా అరవై వేలు కడితే చాలు, మిగతా ఫీజు ఆరునెలల్లో కట్టండి. మీకు ఎంసెట్ లో కానీ జేఈఈ లో సీటు వస్తే మీరు నిరభ్యంతరంగా డబ్బు వదులుకొని పోవచ్చు. ప్రవేశ పరీక్షలు నిలిపివేయడానికి యుజిసి, ఏ ఐ సి టి ఈ, ఎంహెచ్ ఆర్ డి, లేక స్టేట్ కౌన్సిల్ ఫార్ హైయ్యర్ ఎడ్యుకేషన్ చేత కాలేదు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల వ్యాపారము మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధిల్లింది. ఇక ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పని తీరు పూర్తి జిగుప్సాకరంగా మారింది. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ లో ఉపకులపతులు లేకపోవడం. ఆంధ్రాలో ఐ ఏ ఎస్ ఆఫీసర్లు ఇంచార్జి ఉపకులపతులుగా ఉండి కనీసం విశ్వవిద్యాలయం ముఖం కూడా చూసిన పాపాన పోలేదు. 2019 లో సబ్మిట్ చేసిన పీహెచ్డి థీసిస్ కు ఇంతవరకు వైవా జరుగ లేదు, రాయలసీమ విశ్వవిద్యాలయంలో దాదాపు మూడువందల పైగా థీసిస్ బుక్స్ చెదలు పట్టి ఉన్నవి. ఇక సాంకేతిక విశ్వవిద్యాలయం జేఎన్టీయూ తూతూ మంత్రంగా నవంబరులో పరీక్షలు నిర్వహించి చేతులు దులుపుకుంది. సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించకుండా మీనమేషాలు లెక్కిస్తుంది. దీనికి తోడు ఇప్పుడు అటానమస్ కళాశాలల ప్రశ్నపత్రాలు, మూల్యాంకణం, ఫలితాల ప్రచురణ అన్ని జెఎన్టియు కి ప్రభుత్వం అప్పచెప్పితే ఎంత మేరకు ఫలితాలుంటాయన్నది కాలమే సమాధానం చెప్పాలి. ఇక 485 మంది ఉండాల్సిన అధ్యాపకుల్లో కేవలం 85 మందితో సరిపెట్టుకుంటున్నారు. ముఖ్య విభాగాల్లో అవుట్ సోర్సింగ్ స్టాఫ్ ఎక్కువగా ఉన్నారు. ఉన్న కొద్ది మంది అధ్యాపకులు రిజిస్ట్రార్, రెక్టార్ , ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్, డైరెక్టర్లుగా , కంట్రోల్లర్లుగా , వార్డెన్లుగా, ప్లేసెమెంట్ ఆఫీసర్లుగా ప్రతి ఒక్కరికి రెండు పదవులు ఉన్నాయి. ఇక వీరు బోధన ఏమిచేస్తారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయ వ్యవస్థలో అధ్యయనం చేయడంలో అతిపెద్ద ప్రతికూలత ఏమిటంటే, నిర్మాణాత్మక లోపాలు, నిర్ణయం తీసుకోవడాన్ని నెమ్మదిస్తాయి. ప్రతి నిర్ణయం బోర్డ్ ఆఫ్ స్టడీస్ మరియు ఇతర సంస్థల వంటి పరిపాలనా సెటప్‌ల పొరల ద్వారా వెళ్ళాలి. మరోవైపు, స్వయంప్రతిపత్త కళాశాలలు గ్లోబల్ ఎంప్లాయబిలిటీకి అనుగుణంగా కోర్సులను అభివృద్ధి చేయగలవు మరియు పరీక్షలు నిర్వహించి ఫలితాలను సకాలంలో ప్రచురించవచ్చు. ప్రభుత్వ నిధులతో పనిచేసే విశ్వవిద్యాలయంలో విద్యార్థులు చైతన్యాన్ని చూడలేరు. స్వయంప్రతిపత్త కళాశాలల్లో వృద్ధి చెందడానికి విద్యార్థులకు మరింత సృజనాత్మక వేదికలు ఇస్తున్నారు. పరిశోధన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో అట్టకెక్కింది, 2018 లో నోటిఫికేషన్ ఇచ్చి 2019 లో రీసెట్ పరీక్షలు నిర్వహించి 2020 లో అడ్మిషన్లు చేసారంటే మనం అర్థం చేసుకోవచ్చు. ఇక ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలు ఇంతవరకు జరుపలేదు. ఈ నెలలో రెండు పరీక్షలు జరిపి మిగతా పరీక్షలు కరోనా సెకండ్ వేవ్ అని వాయిదా పడ్డాయి. మొత్తానికి ఈ విద్య సంవత్సరం ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా మారింది.

## నామినేషన్ పత్రాలు సమర్పించిన పలు పార్టీల అభ్యర్థులు



**సీపీఎం పార్టీ అభ్యర్థి**

నెల్లూరు, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలోని కలెక్టర్ ఛాంబర్ నందు సోమవారం జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి శ్రీ కె.వి.ఎన్.చక్రధర్ బాబుని.., సీపీఎం పార్టీ అభ్యర్థి నెల్లూరు యాదగిరి కలిసి తిరుపతి లోక్ సభ స్థానానికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి**



నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి శ్రీ కె.వి.ఎన్. చక్రధర్ బాబు గారిని.., కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతా మోహన్ గారు కలిసి తిరుపతి లోక్ సభ స్థానానికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

**బీజేపీ పార్టీ అభ్యర్థి**



నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి శ్రీ కె.వి.ఎన్. చక్రధర్ బాబు గారిని.., బీజేపీ పార్టీ అభ్యర్థి కె.రత్నప్రభ గారు కలిసి తిరుపతి లోక్ సభ స్థానానికి 2వ సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

## మాస్కు లేకుంటే జరిమానా.. పోలీసువారి హెచ్చరిక

వింజమూరుమార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: ప్రస్తుతం కరోనా రెండవ వేవ్ ప్రారంభమైన కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉద్దేశంతో మాస్కు లేకపోయినట్లయితే అపరాధ రుసుము విధిస్తున్నట్లు ఎస్ఐ బాజిరెడ్డి తెలిపారు సోమవారం స్థానిక బంగ్లా సెంటర్ లో ఆయన పలు వాహనదారులను తనిఖీ చేశారు ఎంతోకాలం నుండి కరోనా బీభత్సాన్ని గురించి వివరిస్తున్న ప్రజలు లెక్క చేయడం లేదని వారి ఆరోగ్యం పట్ల వారే నిర్లక్ష్యంగా ఉంటున్నారు అని ఏ విధంగా అయినా కరోనా నియమ నిబంధనలు పాటించేలా చేయడం కోసం అపరాధ రుసుము ఇస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రభుత్వ నిబంధనల మేరకు అపరాధ రుసుము విధిస్తామని ఆయన తెలిపారు ప్రజలలో కరోనా పట్ల భయం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనివల్ల వారే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందుల పాలయ్యే అవకాశం ఉందని అందువల్ల కుటుంబ సభ్యుల కోస మైనా మనం జాగ్రత్తలు పాటించాలి అన్నారు కనుక ఇప్పటికైనా ప్రజలు తగిన జాగ్రత్తలు వహించి కరోనా బారినుండి రక్షించుకోవాలని ఆయన తెలిపారు ఈ తనిఖీలలో సిబ్బంది ఉన్నారు.





# తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం

సత్తనపల్లి,మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళుఅన్న నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన విశ్వవిఖ్యాత...!!నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారు" తెలుగుజాతి ఆత్మవిశ్వాసాన్ని దేశానికి చాటిచెప్పిన తెలుగుదేశం పార్టీ నేడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివప్రసాద్ గారి కార్యాలయం లో తెలుగుదేశం పార్టి జెండా ఎగురవేసి అన్నా నందమూరి తారకరామారావు గారు మరియు డాక్టర్ కోడెల శివప్రసాద్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసిన అనంతరం కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు....ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ సీనియర్ నాయకులు దుద్దినేని జగన్నాథం,షేక్ ముస్తాఫాగారి చేతుల మీదగా ప్రతిష్టాత్మకమైన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.అనంతరం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి కొమెరపూడి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త యామని సత్యం స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు గారి చిత్రపటానికి ఒకటో వార్డు అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు వంగర సదాశివ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు



అనంతరం జరిగిన కేక్ కటింగ్ లో పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నేత ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు నలబోతు పాపారావు గారు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి, రాజుపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు సయ్యిద్ పెద కరిముల్లా, పూజల వెంకట కోటయ్య, పట్టణ పార్టీ ప్రదాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, ఏరియ హాస్పిటల్ మాజీ ఛైర్మెన్ కంబాల వెంకటేశ్వరరావు, యంగ్రా వెంకటేశ్వరరావు, గుంగ్రం వెంకటేశ్వరరావు, కొల్లు రామామల్లేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు,కొత్త బోదనం సర్పంచ్ తోట శ్రీనివాసరావు,29 వ వార్డ్ కౌన్సిలర్ షేక్ జానీ భాష, అంబిక, బండారు నాగరాజు, దర్శి సురేష్,మాద్దిగుంట్ల జగదీష్, కల్లూరి చంద్రశేఖర్, గాలి ఆంజనేయులు, స్టార్ సుభానీ,మల్లేశ్వరరావు, టీ హనుమంతరావు, పెరుమాళ శివ,చుక్కపల్లి కొండలు,కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు:వేగేశన నరేంద్ర వర్మ







బాపట్ల మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బాపట్ల పట్టణం లోని వేగేశన ఫౌండేషన్ కార్యాలయం వద్ద బాపట్ల నియోజకవర్గం ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ పార్టీ జెండా ను ఎగురవేసి వేడుకలు ను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది...ఈ సందర్భంగా శ్రీ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ "సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు" అన్న నినాదంతో అన్న స్వర్గీయ నందమూరి తారక రామరావు స్థాపించిన పార్టీ లో నేను పని చేయడం నా అదృష్టం....ఎన్నో కష్టాలు, ఎన్నో ఆటు, పోట్లు ఎదుర్కొని రాత్రి అనక పగలనక కష్ట పడిన అన్న నందమూరి తారక రామారావు పార్టీ కి చేసిన కృషిని ఒక్కసారి తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు కు గుర్తు చేశారు....రానున్న రోజుల్లో తెలుగు దేశం పార్టీ అత్యంత మెజారిటీ తో రాష్ట్రంలో అధికారం లోకి వస్తుంది అన్నారు...ఎన్నో ఇబ్బందులు, దౌర్జన్యాలకు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ను గురి చేసినా ఈ బాపట్ల నియోజకవర్గం లో ఏ ఒక్క కార్యకర్త గాని, నాయకులు గాని భయపడరు.....బాపట్ల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు కు, నాయకులు కు, అభిమానులు కు, వేగేశన నరేంద్ర వర్మ అనే వ్యక్తి అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేసారు...కార్యక్రమం లోతెలుగు దేశం పార్టీ రాష్ట్ర పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు వల్లం సరోజినీ, బాపట్ల నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు తోట నారాయణ ,బాపట్ల మండలం పార్టీ అధ్యక్షులు ముక్కముల సాంబశివ రావు,బాపట్ల పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర రావు,కర్లపాలెం మండల అధ్యక్షులు ఏపూరి భూపతి, పిట్లలవానిపాలెం మండల అధ్యక్షులు సాంబమూర్తి రాజు, బాపట్ల మండలం మాజీ ఎంపీపీ మానం విజేత,బాపట్ల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యదర్శి గొల్లపాలెం శ్రీనివాస్, బాపట్ల పట్టణ మహిళ తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలు జిట్టా ప్రమీల,మరియు నాయకులు, కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైభవంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

కారంపూడి,మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక చెన్నకేశవ దేవాలయ ఆవరణలో ఆదివారం రాత్రి అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి 18 రకాల అభిషేకలు చేపట్టారు పడిపూజ మహొూత్సవం ఎంతో వైభవంగా కన్నులపండుగల సాగింది. కారంపూడి అయ్యప్పస్వామి సీనియర్ గురుస్వామి బాలకృష్ణ గురువులు, మరికొంతమంది గురుస్వాముల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. పూజ కార్యక్రమన్ని అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో ఆత్మకూరి. శివరామ కృష్ణ (ఆర్కే), అతుకూరి. సురేష్, సముద్రాల. సాయి, వెచ్చ అంజి, కజ్జం. హనుమంతరావు, కారాలపాటి. చిన్నసుబ్బారావు, కొల్ల. సాంబశివరావు, వెచ్చ. వరలక్ష్మణరావు, వెచ్చ యోగేశ్వరరావు అకౌంట్ శ్రీను, పోలూరి. ఉమామహేశ్వరరావు, చిరుమామిళ్ల. కోటేశ్వరరావు, ఎల్ఐసి హరినాథ్, నాగారపు. ఆంజనేయులు, కారాలపాటి. ఆదినారాయణ అయ్యప్ప సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నిక నామినేషన్ దాఖలు చేసిన నవతరం పార్టీ అభ్యర్థి డాక్టర్ గోదా రమేష్ కుమార్



నెల్లూరు, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నిక నామినేషన్లు దాఖలు కార్యక్రమంలో భాగంగా నవతరం పార్టీ అభ్యర్థి డాక్టర్ గోదా రమేష్ కుమార్ సోమవారం నాడు ది.29.03.2021 నెల్లూరు కలక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చక్రధరబాబు సమక్షంలో నామినేషన్ వేశారు. కార్యక్రమంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం నవతరం పార్టీ నేతలు వి గణేష్ కుమార్,సి హెచ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 12 లక్షల రూపాయల వ్యయంతో భోజనశాల నిర్మించిన దాతలు



చీరాల(ఒంగోలు),మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: వేటపాలెంమండలంలో వేంచేసి యున్న శ్రీ కనక నాగవరపమ్మ వారి ప్రాంగణములో సామినేనిచంచ్రలావు జ్ఞాపకార్థం,వారి ధర్మపత్ని ఆదిలక్ష్మి, వారి కుటుంబసభ్యుల సహకారంతో, సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో, సామినేని వారి భోజనశాల నిర్మించి, అన్ని ఏర్పాట్లు చేసి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మేనేజర్ శివనాగదాసు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ భానుమూర్తి కి, నిర్మాణ దాతలు ఆదిలక్ష్మి,వారి కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆదిలక్ష్మి, ఆంజనేయులు, రిటైర్డ్ ఏ.పీ.ఎస్.ఐ.డి.సి. సత్యనారాయణ, రిటైర్డ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్ నాయన సత్యనారాయణ, వేటపాలెం మాజీ ఎంపీపీ బండ్ల తిరుమల దేవి, చీరాల పంచాయతీరాజ్ ఏఈ సురేష్, ప్రముఖ జీడిపప్పువ్యాపారస్తులు పత్తి ముత్తుకూమారన్,శివ ప్రసాద్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ భానుమూర్తి, ధర్మకర్తలు సాంబిరెడ్డి, బండ్ల బాబు, దుర్గ, లక్ష్మీపార్వతి, మాజీ ఎంపీటీసీ పద్మజా,గుమ్మడి సుశీల మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తికి అభినందనలు

### వైసీపీ సత్యవేడు ఇన్ ఛార్జి మంత్రి కొడాలి నాని



నెల్లూరు, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి పార్లమెంట్ సీటును 4 లక్షలకు పైగా మెజార్టీతో కైవసం చేసుకుంటామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ , రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు . సోమవారం నెల్లూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మద్దిల గురుమూర్తి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి , మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) , నారాయణస్వామి , బాలినేని శ్రీనివాస్ రెడ్డి , మేకపాటి గౌతమ్ రెడ్డి , అనిల్ కుమార్ యాదవ్ , ఆదిమూలపు సురేష్ , రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి , చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి , విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి , తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు కాకాని గోవర్ధనరెడ్డి , ఆనం రామనారాయణ రెడ్డి , భూమన కరుణాకరరెడ్డి , బియ్యపు మధుసూదనరెడ్డి , వరప్రసాద్ , కే సంజీవయ్య , ఆదిమూలం తదితరులతో కలిసి ర్యాలీ నిర్వహించారు . అనంతరం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్లను దాఖలు చేశారు . ముందుగా నెల్లూరు నగరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం సీవీఆర్ సెంటర్లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . అక్కడి నుండి చిత్తూరు , నెల్లూరు జిల్లాల నుండి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , సీఎం వైఎస్ జగన్ అభిమానులు , ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తి అనుచరులు వేలాది మందితో అట్టహాసంగా కలెక్టరేట్ వరకు ర్యాలీ సాగింది . నెల్లూరు నగరంలోని రోడ్లు జనంతో కిక్కిరిసాయి . డప్పు వాయిద్యాలు , బాణాసంచాతో సందడి నెలకొంది . ఇదిలా ఉండగా ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తిని మంత్రి కొడాలి నాని అభినందించారు . ఇన్ ఛార్జిగా నియమించిన సత్యవేడు నియోజకవర్గంలో ఉన్న పిచ్చాటూరు , నాగులాపురం , బీఎన్ కండ్రిక , సత్యవేడు , నారాయణవనం , కేవీ పురం , వరదయ్యపాలెం మండలాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు .

## ప్రభుదాసు పై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చెయ్యాలి:గోదా జాన్ పాల్



నరసరావుపేట, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:దార్ల ప్రభుదాసు పై దాడి చేసి కుల దూషణ కు దిగిన ముద్దాయిలను తక్షణమే అరెస్ట్ చేయాలని మాల మహానాడు రాష్ట్ర వర్కిగ్ ప్రెసెడెంట్ గోదా జాన్ పాల డివెండ్ చేశారు.సోమవారం స్థానిక నరసరావుపేట %ఋూ% ని కలిసేరు.నూజెండ్ల మండలం కొండలరాయుని పాలెం గ్రామ మాల కులానికి చెందిన దార్ల ప్రభుదాసు పై 23.03.2021 న కులం పేరుతో దూషించి దాడి చేసిన జాగర్లమూడి చంద్రబాబు. జాగర్లమూడి అశోక్, జాగర్లమూడి వెంకటరావు, మాదాల సురేష్, పార హరి లను తక్షణవే అరెస్ట చేయాలని కఠినంగా శిక్షించాలని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్ అధ్యక్షతన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ దళితులపై కులం పేరుతో దాడులు మతం పేరిట హత్యలు జరుగుతున్నాయంటే ఇది కేవలం ప్రభుత్వల పనితీరు సరిగ్గా లేదని అర్థం కుల అహంకారం తో దాడులు చేయడమే కాక కేసులు పెడితే చంపుతామని బెదిరింపు వ్యాఖ్యలకు పాల్పడుతూ ఉన్నారంటే వారి ఆర్థిక బలం కనుక అటువంటి వ్యక్తుల పై పోలీసు వ్యవస్థ కఠిన చర్యలు తీసుకోకపోతే ఇలాంటి దాడులు పునరావృతం అవుతాయి గత నాలుగు రోజుల క్రితం జరిగిన దార్ల ప్రభుదాసు పై దాడి చేసిన జాగర్లమూడి చంద్రబాబు వారి అనుచరులను వెంటనే అరెస్ట చేయకపోతే %ఙా%, హెూమ్ మినిస్టర్ దృష్టికి వెళ్లనున్నట్లు తెలిపారు ఈరోజు %ఋూ%. ని కలిసిన వారిలో బాధితులు దార్ల ప్రభుదాసు దార్ల కాంతమ్మ, దార్ల ఏసుదాసు, మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జ కీర్తి పాటీ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు బేతం దేవానంద్, పిడతల మరియ రాజ,రాయపూడి హనుమంతరావు, మంద ఏసోబు తదితరులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 30, మార్చి 2021


# ప్రజా ఐక్యత వర్ధిల్లాలి

విశాల ప్రజా ఐక్యతకు, శ్రమజీవుల నాయకత్వ పోరాట పటిమకు శుక్రవారం జరిగిన భారత్ బంద్ దర్పణం పట్టింది. సంఘటిత పోరాటాలకు మరో దీపధ్వజాన్ని అందించింది. విదేశీ కార్పొరేట్ కంపెనీలకు రైతన్నల భూములను, ఈ దేశ వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టేందుకు తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఈ బంద్‌కు పిలుపునిచ్చింది. కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు ఇలా సమాజంలోని తరగతులన్నీ సంఘటితమై మోడీ సర్కార్ నయవంచనపై సమరశంఖం పూరించాయి. శాసనసభ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలు మినహా దేశంలోని మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ ప్రజానీకం స్వచ్ఛందంగా ఈ బంద్‌లో భాగస్వామ్యం కావడం విశేషం. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, జార?ండ్, మహారాష్ట్ర, కర్ణాటక, జమ్ముకాశ్మీర్ బంద్ సందర్భంగా భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. బిజెపి పాలిత యుపి, గుజరాత్, కర్ణాటకలో కార్మిక, కర్షక, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేసి తీవ్ర నిర్బంధం కొనసాగించినా ప్రజానీకం మొక్కవోని దీక్షతో బంద్ చేపట్టడం అభినందనీయం. తెలుగు రాష్ట్రాల్లోనూ బంద్ దిగ్విజయమైంది. వ్యవసాయ చట్టాల రద్దు డిమాండ్‌తో పాటు విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వెనక్కి తీసుకోవాలనే నినాదంతో ఆంధ్రావని మార్మోగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా మధ్యాహ్నం వరకూ బస్సులు నిలిపేయడం ద్వారా బంద్‌లో భాగస్వామ్యం కావడం ముదావహం. బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాలను తులనాడుతూ ఇటీవల కాలంలో జాతీయ స్థాయి ఉద్యమాలు ఊపందుకుంటున్నాయి. అదే క్రమంలో ప్రజల సంఘటిత శక్తి వెల్లువెత్తుతోంది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ విధానాలను వ్యతిరేకిస్తూ బ్యాంకింగ్, బీమా రంగ ఉద్యోగులు ఇదే నెలలో చేపట్టిన నాలుగు రోజుల సమ్మె సందర్భంలోనూ ప్రజలు ఐక్యత చాటిన సంగతి తెలిసిందే. వరుసగా చోటుచేసుకుంటున్న ఉద్యమాలు ప్రజా ఐక్యతకు బాటలేస్తుండగా బిత్తరపోతున్న మోడీ సర్కార్ ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చేందుకు చిచ్చు రాజేస్తూనేవుంది. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) తీసుకొచ్చి హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలు సృష్టించాలని ఢిల్లీ వేదికగా ఎంతటి దురాగతాలకు పాల్పడిందో చూశాం. అత్యంత శాంతి, సహృద్భావ వాతావరణంలో సాగుతున్న అన్నదాతల ఆందోళనలపై ఖలిస్తాన్ తీవ్రవాద ముద్ర వేసేందుకు ఇదే మోడీ సర్కార్ ఎర్రకోట సాక్షిగా సాగించిన సిగ్గుమాలిన చర్యలను చూశాం. ఈ దురాగతాలు సాగనివ్వబోమనే ఢిల్లీ స్థానిక ఎన్నికల్లోనూ, బీహార్ ఎన్నికల్లోనూ ఓటర్లు బిజెపికి కర్ర కాల్చి వాతలేశారు. కుక్కతోక వంకర చందంగా బిజెపి మాత్రం తన విభజన, విద్వేష జాడ్యాన్ని కొనసాగిస్తూనే ఉంది. రెండ్రోజుల కిందటే కేరళ నుంచి రైలులో వెళుతున్న ఇద్దరు క్రైస్తవ నన్‌లను ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తన పోలీసులతో బలవంతంగా దించేసి అవమానాలకు గురి చేసింది. తెలంగాణలోని బైంసాలోనూ, మన రాష్ట్రంలోని తిరుపతి, అంతర్వేది తదితర చోట్ల కూడా మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు కాషాయ మూకలు యత్నిస్తూనేవున్నాయి. ఎన్నికలు జరుగుతున్న అస్సాం, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో హిందూ- ముస్లిం విద్వేషాలను రాజెయ్యడానికి మోడీ- షా ద్వయం అన్ని రకాల కుయుక్తులకూ పాల్పడుతున్నారు. ప్రజానీకం ఐక్యత ముందు మోడీ సర్కార్ కుట్రలు ఛిద్రమౌతూనేవుండటం విశేషం. ఢిల్లీ సరిహద్దులో నాలుగు నెలలుగా సాగుతున్న అన్నదాతల అద్వితీయ పోరాటం భారత ప్రజానీకానికి ముఖ్యంగా శ్రామిక జీవులకు ఎన్నో పాఠాలు నేర్పింది. అననుకూల వాతావరణం, వయోభారం తదితర కారణాలతో ఇప్పటి వరకూ 300మంది పైగా రైతులు ప్రాణాలు కోల్పోయినా..సర్కార్ వేధింపులు వెంటాడుతున్నా రైతన్నలు ఏనాడూ వెనుదిరిగింది లేదు. వెన్నుచూపింది లేదు. ఇది కేవలం ధనిక రైతు వర్గం సాగించే పోరాటం అంటూ బిజెపి బాకాలు, వాటితోబాటు స్వయంగా మోడీ గొంతు చించుకున్నా, ఆచరణలో గ్రామీణ భారతంలో అన్ని తరగతుల రైతాంగంతో బాటు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు ఉద్యమంలో ఐక్యంగా నిలిచారు. కార్మిక, కర్షక ఐక్యతతో అణిచివేతలను ఎదుర్కొంటూ అనలశక్తిగా పోరాటం సాగిపోతోంది. అబలలనే మనువాద ముద్రలను చెరిపేస్తూ మహిళా రైతులు సైతం ఈ మహోద్యమంలో మహోజ్వల పాత్ర పోషిస్తుండటం సాధారణ విషయం కాదు. వినాశకర చట్టాలతో, ప్రజలపై భారాలతో ప్రయివేటీకరణ, కార్పొరేట్ అనుకూల విధానాలతో మొండిగా వ్యవహరిస్తున్న మోడీ సర్కార్‌కు గుణపాఠం చెప్పే రోజులు సమీపిస్తున్నాయనడానికి ఈ జనైక్యతే నిదర్శనం.

## చెట్ల ఆకులు రాలుతున్నాయి

కాలమే అన్నింటికీ సమాధానం చెప్పగలదు.సృష్టిలో కాలం చాలా విలువైనది. కాలాన్ని దాచిపెట్టలేము.బంధించలేము.కాలము ఎవరికీ చుట్టముకాదు.ఎవరు ఏమిచేసినా,చేయకపోయినా,తనపని తాను చేసుకుంటూ వెళ్తుంది. కానీ దేనికోసం తను ఆగదు."కలిమి-లేములు"కావడి కుండలు అన్నారు పెద్దలు. ఈమాట కేవలం మనుషుల జీవితాలకే పరిమితం అనుకుంటే పొరపాటే.ఇది ప్రకృతికీ కూడా వర్తిస్తుందనే చెప్పాలి.ఎందుకంటే ఇంతవరకూ అందంగా,పచ్చగా కనబడిన పెద్దపెద్ద మానులన్నీ నేడు ఆకులు రాలడంతో కళతప్పిపోతున్నాయి.ఇదంతటికీ కాలమే కారణం.కాలం దేనికీ అనుకూలం కాదు.ప్రతికూలం అంతకన్నా కాదు.తెలుగు కాలమానము ప్రకారం వసంతం మొదలుకొని పాల్గుణ మాసం వరకు గల ఆరు ఋతువులలో ప్రకృతిలో ఎన్నెన్నో మార్పులు సంభవిస్తుంటాయి.ఒక్కొక్క మాసంలో ,ఒక్కొక్క ఋతువులో ఒక్కొక్క తీరుగా పులకరిస్తుంది ప్రకృతి. అందులో భాగంగానే వర్షాకాలం, వేసవికాలం, చలికాలం వంటి మూడు కాలాలతో ఆరు ఋతువులు,పన్నెండు మాసాలు ప్రయాణం చేస్తుంటాయి. ఆప్రయాణంలో భాగంగా "వసంతంలో"చిగురించిన ప్రకృతిలోని చెట్లు చైత్రం,వైశాఖం మాసాలలో ఆకులు తొడిగి, పూతలు కాయలతో ఘుమ ఘుమ వాసనలు వెదజల్లుతూ, జ్యేష్ఠ మాసంలో మండువేసవిలో సైతం కమ్మని ఫలాలనందిస్తాయి.ఈమధురమైన ఫలాలను ఆరగిస్తూ పక్షులు, మానవులు ఆరోగ్యాన్ని పొందుతున్నాయి.ఆషాఢ మాసంలో తొలకరిజల్లుల ప్రారంభంతో ,ఈతొలకరి చినుకులు నేలను ముద్దాడగానే నేలతల్లి పరవశించిపోయి,శరీరమంతా పచ్చటి తొడుగును ధరించినట్లు కనబడుతోంది. శ్రావణ, భాద్రపద మాసాలలో వర్షాల జోరుగా కురుస్తుంటాయి.ఇలా వర్షాలు జోరుగా కురవడంతో చెరువులు, కుంటలు, వాగులు,సముద్రాలు వంటి జలాశయాలు నీటితో ఉప్పొంగుతుంటాయి.ఈసమయంలో తాగునీరు, సాగునీరు పుష్కలంగా లభిస్తుంది. జీవరాశులకు ఆహారం కొరత, నీటికొరత అస్సలే ఉండదు.నేలంతటా పచ్చని పంటపొలాలతో తులతూగుతూ ఉంటుంది.ఎక్కడ చూసినా పచ్చని వాతావరణం, చల్లని గాలి, నిండైన జలాశయాలతో అందంగా కనబడుతుంటుంది ప్రకృతి. ఈసమయంలో సకల జీవరాశులు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆరోగ్యంగా, విలాసవంతమైన జీవనం గడుపుతుంటాయి.భాద్రపద, ఆశ్వయుజ మాసాలలో శరద్రాత్రి వెన్నెలలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవోపేతంగా, పంచరంగుల విద్యుద్దీపాలతో చూడముచ్చటగా జరుపుకుంటూ ఆనందపొందుతారు ప్రజలు. మార్గశిర, పుష్యమాసాలలో హేమంత ఋతువు చలిప్రభావాన్ని ఎక్కువగా చూపిస్తుంది. రాత్రంతా మంచు కురుస్తుంది.చెట్లకొమ్మలపైన, పంటమొక్కలపైన నీటి బిందువులు కనబడుతుంటాయి.సూర్యోదయం వేళ సూర్యుని కిరణాలు తాకడంతో ఉదయం పూట చలి తీవ్రత అంతగా ఉండదు.కానీ సూర్యాస్తమయం కాగానే చలి ప్రభావం కనపడుతుంది. ఈ చలికాలంలో పక్షులు తాము నిర్మించుకొన్న గూటిలో తలదాచుకొని చలి నుండి రక్షణ పొందుతాయి.పక్షులు థమ నేర్పరితనంతో చెట్ల కొమ్మల చివరన నిర్మించుకున్న ఈ గూడు లో నివాసముంటూ చలి ,వానల నుండి రక్షణ పొందుతాయి. జంతువులలో కొన్ని గుహలలో,చెట్ల పొదల్లో, మరికొన్ని భూమి పొరలల్లో తలదాచుకుంటూ ,చలి,వానల నుండి రక్షణ పొందుతాయి. ఈవిధంగా చలికాలం వరకూ అన్ని రకాల సౌకర్యాలు లభించడంతో సకల జీవరాశులు ఇంతవరకూ కాలం వెల్లదీస్తుంటాయి.మాఘం,నహపాల్గుణ మాసాలకు నెలవైన శిశిర ఋతువు రాకతో క్రమంగా ఎండల తీవ్రత పెరుగుతూ క్రమంగా వేసవి కాలం ఆరంభమవుతుంది. ఈసమయంలో ప్రకృతిలో అనేక రకమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ప్రకృతి అంతా వికారంగా, ఎడారి ప్రాంతంగా మారుతుంది. వసంతం, గ్రీష్మం,వర్ష, శరత్, హేమంత్ ఋతువుల కంటే భిన్నంగా ఉంటుంది ఈశిశిర ఋతువు ప్రభావం. ఈసమయంలో చెట్ల ఆకులన్ని రాలిపోయిమోడుగా మిగులుతాయి.ఇన్ని రోజులు పచ్చదనాన్ని,చల్లదనాన్ని,చక్కటి గాలిని అందించిన మానులన్నీ ఎండిపోయిన చెట్లలాగా కనబడుతుంటాయి. చెట్లు ఈవిధంగా మారడంతో, పశు-పక్షాదులు ఎండ వేడిమి భరించలేక, నిలువ నీడలేక కలవరపడుతుంటాయి.చెట్లపరిస్థితి ఈవిధంగా ఉంటే,జలాశయాల్లో నీటి మట్టం తగ్గిపోతుంది. చెరువులు, కుంటలు,ఎండిపోతుంటాయి. ఇన్ని రోజులు" నిండుకుండలా"తలపించిన చెరువులు ,కుంటలన్నీ ఎడారి ప్రాంతాలుగా మారుతుంటాయి. భూభాగమంతా బీటలు వారడం మొదలవుతుంది. పశు-పక్షాదులు, జీవరాశులన్నీ నీటికోసం, చల్లటి నీడకోసం,గాలికోసం ఎదురుచూస్తుంటాయి. వసంత ఆగమనానికై జీవరాశులు పరితపిస్తుంటాయి.మళ్ళీ ఈ వసంతం రాగానే చెట్లు పచ్చని ఆకులతో కనబడుతూ,చల్లని నీడని,పండ్లు కాయలను అందివ్వడంతో కొంత ఉపశమనాన్ని పొందుతూ,వర్షాకాల ఆగమనానికి స్వాగతం పలుకుతుంటాయి జీవరాశులు. ఈవిధంగా తెలుగు వారి కాలమానం ప్రకారం జరిగే అనేకమైన మార్పులకు మొదటిది వసంతమైతే,చివరిది శిశిరం.ఈరెండు ఋతువులు కూడా స్రృష్టిలో జరిగే మార్పులకు "ఆది-అంత్య"ములుగా ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి.


**మానని వెంకటయ్య**
**9000097365**


## విద్యుత్ రంగం మొత్తం ప్రైవేట్ పరమైతే ప్రజలకు ఇక్కట్లే

అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రంలో బొగ్గు, సహజ వాయువు ఇంధనాలు పుష్కలంగా లభిస్తాయి. కావలసినంత థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. దానికి తోడు సౌర, పవన విద్యుత్ తయారీ కూడా ఎక్కువగా చేయగల సామర్థ్యం ఆ రాష్ట్రానికి ఉంది. కాని, టెక్సాస్ ప్రజలు ఈ ఏడాది చలికాలంలో నానా పాట్లు పడ్డారు. అక్కడ చలికాలంలో ఉష్ణోగ్రతలు సున్నా కంటే దిగువన, మైనస్ ఉష్ణోగ్రతలు ఉంటాయి. అటువంటి కాలంలో పదుల లక్షల సంఖ్యలో ప్రజానీకం విద్యుత్ సరఫరా లేక రోజుల తరబడి చాలా అవస్థలు పడ్డారు. వందలాది మంది చనిపోయారు. వేలల్లో గాయాలపాలయ్యారు. ఆ చలికి గడ్డకట్టుకుపోయిన, బద్దలైపోయిన నీటి పైపుల వలన తాగే నీరు లేకుండా పోయింది. మునిసిపల్ వాటర్ సర్వీసు విఫలమవడంతో కోటి మ్భ్కట లక్షల మంది టెక్సాస్ ప్రజలను తాగడానికి నీటిని మరగకాచుకోమని పురపాలక సంస్థలు కోరాయి. విద్యుత్ లేకపోవడంతో నీటిని మరగబెట్టడానికి గ్యాస్‌ను వాడదామంటే ఆ గ్యాస్ సరఫరా కూడా దెబ్బ తింది. విద్యుత్ సరఫరాలో నెంబర్ వన్ రాష్ట్రంగా పేరు తెచ్చుకున్న టెక్సాస్ రాష్ట్రానికి ఈ దుర్గతి పట్టడానికి కారణం ఏమిటి?

అన్‌బండ్‌లింగ్ విధానం, ఓపెన్ యాక్సెస్

ఏకీకృతంగా ఒక కేంద్ర వ్యవస్థ ఆధ్వర్యంలో నియంత్రించబడుతూ వచ్చిన టెక్సాస్ విద్యుత్ వ్యవస్థను 2000 నాటికి పూర్తిగా నియంత్రణ లేని విధంగా, స్వతంత్రంగా ఎవరికి వారే, ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ ఒక వ్యాపారంగా నిర్వహించే ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పారు. దీనినే అన్‌బండ్‌లింగ్ అండ్ ఓపెన్ యాక్సెస్ విధానం అంటారు. దీని సారాంశం ఏమిటి?

విద్యుత్ వ్యాపారంలో ఎంత ఎక్కువ మంది ప్రవేశిస్తే అంత ఎక్కువ పోటీ నెలకొంటుంది. దానివలన తక్కిన వారికన్నా తక్కువ ధరకే ఎక్కువ నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు దొరుకుతుంది. అందుచేత విద్యుత్ ఉత్పత్తిలో, పంపిణీలో, విద్యుత్తును ఉత్పత్తి చేసేవారి నుండి కొని పంపిణీదారుడికి అమ్మే పనిలో ప్రైవేట్ వ్యక్తులకు, సంస్థలకు అవకాశం కల్పించాలి. అలా కల్పించాలంటే కేంద్రీకృత విద్యుత్ వ్యవస్థ ఉండకూడదు....ఇదీ అన్‌బండ్‌లింగ్, ఓపెన్ యాక్సెస్ విధానం.

విద్యుత్ కూడా సాధారణ సరుకు వంటిదేనా?

ఈ సిద్ధాంతంలో ప్రధానమైన లోపం ఏమంటే విద్యుత్తును ఒక సాధారణ వ్యాపార సరుకుగా పరిగణించడం. దుకాణానికి పోయి ఓ సబ్బునో, మరో వస్తువునో కొనుక్కున్నట్టు విద్యుత్తును కూడా కొనుక్కోవచ్చు అన్న అభిప్రాయాన్ని ఈ సిద్ధాంతం ముందుకు తెస్తుంది. అదే సరైన సిద్ధాంతం అని ఒప్పుకుంటే అప్పుడు దానికి డిమాండ్-సప్లరు సూత్రాన్ని వర్తింపజేయవచ్చు. అంటే ఎక్కువ సరుకు ఉంటే దాని రేటు తగ్గుతుంది. అదే సరుకు సప్లరు తక్కువ ఉంటే దాని రేటు పెరుగుతుంది. కాని విద్యుత్ ఒక అత్యవసరమైన మౌలిక వనరు. అంతేకాక దానికి ఇంకో ప్రత్యేకత ఉంది. ప్రతీరోజూ, ప్రతీ గంటా ఎంత విద్యుత్ అవసరం అవుతుందో అంత విద్యుత్తును మాత్రమే సరఫరా చేయాలి. వినియోగంతో నిమిత్తం లేకుండా ముందుగానే ఎక్కువగా ఉత్పత్తి చేసి స్టాక్‌ను అట్టిపెట్టుకోడానికి సాధ్యం కాదు. ఈ డిమాండ్‌ను, సరఫరాను ఎప్పటికప్పుడు సమతుల్యత ఉండేలా చూడాలంటే కేంద్రీకృత విద్యుత్ నిర్వహణ వ్యవస్థ తప్పనిసరిగా ఉండాల్సిందే.

రోడ్డు మీద ఉండే ట్రాఫిక్‌ను ఏ విధంగా ఒక కేంద్రీకృత ట్రాఫిక్ పోలీసు వ్యవస్థ ద్వారా మాత్రమే నియంత్రించడం సాధ్యపడుతుందో, విద్యుత్ వ్యవస్థ విషయంలో కూడా ఆ విధంగానే సాధ్యం అవుతుంది. అందుచేత విద్యుత్తును తక్కిన వ్యాపార సరుకులా కాకుండా అత్యవసర సేవగా పరిగణించాలి. కాని నయా ఉదారవాదం ప్రతీదానినీ, అన్ని రకాల సేవలనూ కూడా, వ్యాపారంగానే చూడాలని చెప్తుంది. దానిని తు.చ. తప్పకుండా అనుసరించింది టెక్సాస్ ప్రభుత్వం. మొత్తం విద్యుత్ వ్యవస్థను పూర్తిగా అన్‌బండ్‌లింగ్ చేశారు.

ప్రైవేట్ సంస్థల తీరని దాహం

చలికాలంలో విద్యుత్ అవసరం ఎక్కువ ఉంటుంది కనుక ఆ సమయంలో విద్యుత్ రేటును బాగా పెంచి లాభం చేసుకోడానికి ప్రైవేటు పంపిణీదారులు సిద్ధం అయ్యారు. సాధారణ దినాల్లో ఒక మోగా వాట్ అవర్‌కు విద్యుత్ చార్జి 22 డాలర్లు చార్జి చేస్తే డిమాండ్ బాగా తారాస్థాయికి పోయే చలికాలంలో ఏకంగా 9000 డాలర్లు వసూలు చేశారు! దాంతో కేవలం 5 రోజుల వ్యవధిలో విద్యుత్ వ్యాపారులకు 4500 కోట్ల డాలర్ల లాభం వచ్చిపడింది! వినియోగదారులు జీవితకాలం దాచుకున్న పొదుపు సొమ్ము యావత్తూ ఆ వ్యాపారుల పాలైంది.

సంక్షోభం ముంగిట కుప్పకూలిన ప్రైవేట్ సంస్థలు

అయితే ఆ తర్వాత చలి తీవ్రత పెరిగింది. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు తగ్గట్టు అదనపు విద్యుత్ సరఫరా చేయగల పరిస్థితి ఆ ప్రైవేట్ వ్యాపారులకు లేదు. విద్యుత్ అదనంగా ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని వారు కావాలనే సమకూర్చుకోలేదు. విద్యుత్తు డిమాండ్ పెరిగితే ఉన్న విద్యుత్తునే ఎక్కువ రేటుకు అమ్ముకుని సూపర్ లాభాలు పొందడానికే వారు ప్రాధాన్యతనిచ్చారు. మంచు తుఫానులు వచ్చి విద్యుత్తుకు మరింత అదనపు డిమాండ్ వచ్చేసరికి వారివద్ద ఆ కొత్త డిమాండ్ కు తగ్గట్టు సరఫరా చేయడానికి విద్యుత్ లేదు. ఇంకో నాలుగు నిముషాల 37 సెకన్లు ఉందనగా విద్యుత్ సరఫరా చేయలేక యావత్తు విద్యుత్ గ్రిడ్ కుప్పకూలే ప్రమాదం వచ్చింది. దాంతో అనివార్యంగా వారు విద్యుత్ సరఫరాకు కోతలు విధించడం మొదలుబెట్టారు. దాదాపు 40 లక్షల ఇళ్ళకు రోజుల తరబడి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. మంచు తుఫాను కారణంగా చాలా విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు నిలిచిపోయాయి. దాంతో మరింత విద్యుత్ కొరత ఏర్పడింది. గ్యాస్ పంపింగ్ కేంద్రాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించలేకపోయాయి. పరిస్థితి చేయి దాటిపోయింది.




తమ లాభాలనే చూసుకుంటూ వచ్చిన టెక్సాస్ ప్రైవేట్ సంస్థలు దేశంలోని ప్రధాన గ్రిడ్ లతో అనుసంధానం చేసుకోడానికి తిరస్కరించాయి. అందువలన ఈ సంక్షోభం సమయంలో పొరుగు రాష్ట్రాల గ్రిడ్‌ల నుండి విద్యుత్తును తెచ్చుకోడానికి వీలు లేకపోయింది. చివరికి అక్కడ ఉన్న అణు విద్యుత్ ప్లాంటు కూడా ఆ మంచు తుఫాను వలన విద్యుత్ ఉత్పత్తి చేయడం సాధ్యం కాక మూతబడింది. ఎముకలు కొరికే చలిలో విద్యుత్తు లేక వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. విద్యుత్ ఉపకరణాలే కాకుండా ఇతర ఆస్తులు కూడా ధ్వంసం అయ్యాయి. ఆహార సరఫరాలు, వైద్య సేవలు, అత్యవసరంగా నిర్వహిస్తున్న కోవిడ్-19 వ్యాక్సినేషన్ కార్యక్రమం..అన్నీ నిలిచిపోయాయి.

విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ మొత్తం ప్రైవేట్‌పరం అయితే, ఇటువంటి సంక్షోభం వచ్చినప్పుడు దానికి బాధ్యత వహించడానికి ఆ ప్రైవేట్ సంస్థలేవీ సిద్ధపడవు. ఆ సంక్షోభ సమయంలో సైతం తమ లాభాలనెలా కాపాడుకోవాలన్నదే వారి ప్రాధాన్యత అవుతుంది. టెక్సాస్‌లో అదే జరిగింది. చలికాలం వచ్చినప్పుడు విద్యుత్తుకు డిమాండ్ పెరుగుతుందని ఆ సంస్థలకు తెలుసు. పెరిగే డిమాండ్‌కు అనుగుణంగా అదనంగా విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఆ సంస్థలు పూనుకోలేదు. దానికి బదులు విపరీతంగా, 300-400 రెట్లు విద్యుత్ చార్జీలను పెంచి అదనపు లాభాలను పిండుకోడానికే వారు మొగ్గు చూపారు. వారి అత్యాశ మొత్తానికి ప్రజల ప్రాణాల మీదకు తెచ్చింది. విధ్వంసానికి దారి తీసింది. జరిగిన విధ్వంసానికి సైతం ఆ ప్రైవేటు సంస్థలదే బాధ్యత. కాని "మా దగ్గర సరుకు ఉన్నప్పుడు అమ్ముతాం, లేకపోతే మా దుకాణం మూసుకుంటాం" అన్న మామూలు పచారీ కొట్టు మాదిరిగా ఆ విద్యుత్ సంస్థలు వ్యవహరించాయి.

టెక్సాస్‌లో చేపట్టిన విద్యుత్ ప్రైవేటీకరణను చాలా గొప్పగా గతంలో ప్రచారం చేసుకున్నారు. ప్రైవేటీకరణ కారణంగా టెక్సాస్‌లో విద్యుత్ అత్యంత చౌకగా సరఫరా అవుతోందని భ్రమింపజేశారు. కాని ఆచరణలో అత్యంత ఘోరంగా విఫలమైన వైనాన్ని మాత్రం ఎక్కడా ప్రస్తావించడం లేదు.

హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ విలియం హొగన్ ఈ ఉదంతం గురించి వ్యాఖ్యానిస్తూ " టెక్సాస్ లో ప్రైవేట్ సంస్థలు పెట్టుబడిదారీ మార్కెట్ సూత్రాలకు అనుగుణంగానే వ్యవహరించాయి" అన్నారు. అంటే పెట్టుబడిదారీ మార్కెట్ సూత్రాలను పాటిస్తే సంక్షోభాలు తప్పవని, ప్రజలకు వాటివలన ముప్పు తప్పదని ఒప్పుకున్నట్టే.

మన దేశంలో ఎన్రాన్-ఒక చేదు అనుభవం

మన దేశంలో విద్యుత్ రంగంలో ఇదే సూత్రాలను మహారాష్ట్ర లోని దభోల్ ప్రాజెక్టు విషయంలో రెండున్నర దశాబ్దాల క్రితమే అమలు జరపడానికి ప్రయత్నించారు. ఆ ప్రాజెక్టు కోసం అమెరికన్ కంపెనీ ఎన్రాన్ తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ప్రాజెక్టుకు 1996లో వాజ్‌పేయి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తరపున గ్యారంటీ కూడా ఇచ్చింది. తీరా దభోల్ ప్రాజెక్టు నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ తక్కిన విద్యుత్ ఉత్పత్తి సంస్థలకన్నా అనేక రెట్లు ఎక్కువ ఖరీదు కావడంతో దభోల్ ప్రాజెక్టుతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసుకుంది. అలా రద్దు చేసుకోడానికి దభోల్ ప్రాజెక్టు అంగీకరించలేదు. అప్పుడు ఆ ప్రాజెక్టునే మహారాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. తమ కంపెనీని స్వాధీనం చేసుకున్నందువలన తాము పొందిన నష్టానికి పరిహారం చెల్లించాలని ఎన్రాన్ కంపెనీ, అందులోని ముఖ్య వాటాదారులైన జనరల్ ఎలక్ట్రికల్, బెక్టెల్ కంపెనీలు అంతర్జాతీయ న్యాయస్థానాల్లో వివాదాన్ని లేవనెత్తాయి. కేంద్రం గ్యారంటీ ఇచ్చింది గనుక చచ్చినట్టు మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఆ కంపెనీలకు వేల కోట్ల రూపాయల నష్ట పరిహారాన్ని చెల్లించుకున్నాయి. దభోల్ ప్రాజెక్టుకు బ్యాంకులిచ్చిన రుణాలన్నీ పారు బకాయిలై, బ్యాంకులు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి.

పాఠాలు నేర్చుకోని ప్రభుత్వాలు

పాతికేళ్ళ క్రితం పొందిన ఈ చేదు అనుభవాన్ని కాని, తాజాగా టెక్సాస్ లో చవిచూసిన ఘోరమైన వైఫల్యాన్ని కాని పరిగణన లోకి తీసుకోకుండా మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అన్‌బండిల్ చేయాలన్న ఒత్తిడి రాష్ట్రాలపై తెస్తోంది. ఆ ఒత్తిడికి తలొగ్గి మన రాష్ట్ర ప్రభుత్వం అందుకనుగుణంగా చర్యలు తీసుకోడానికి రంగం సిద్ధం చేస్తోంది. టెక్సాస్‌లో వచ్చినట్టు ఇక్కడ మంచు తుఫాన్లు రాకపోవచ్చు. కాని విద్యుత్ వినియోగదారులపై విపరీతంగా భారాలు మాత్రం తప్పవు. ఇక వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటివి ఆచరణలో అమలు కావడం ప్రశ్నార్థకమే అవుతుంది. కొద్దిపాటి, వేళ్ళ మీద లెక్కించగల ప్రైవేట్ సంస్థల లాభాల కోసం విద్యుత్ రంగాన్ని అన్‌బండిల్ చేసి కోట్లాది ప్రజలను ఇక్కట్లపాలు చేయజూస్తున్నారు. కాని దానికి పెట్టిన ముద్దుపేరు మాత్రం 'సంస్కరణలు"!

# హాస్టల్ విద్యార్థులకు చేయూత.. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం

బాపట్ల,మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం, ఆపదలో ఉన్న వారిని పేదవారిని అవసరాలలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు తుని యాడ దగినవి అని కర్లపాలెం ఎస్ ఐ అంజయ్య అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం విద్యార్థులకు చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ఎస్ ఐ అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని ఉపయోగించుకుని శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా ఇ. పోలీస్ రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం నూతన బ్రాంచ్ ఏర్పడిన సందర్భంగా భావి భారత పౌరులకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్





అసోసియేషన్ డి వి ఎస్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు కొవిడ్-19 నిబంధనలు పాటించాలని తెలిపారు. అప్రమత్తంగా ఉండాలని మాస్కు తప్పని సరిగా ధరించాలి అని వీలైనంత దూరంగా ఉండి మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎం పరమానంద్ కుమార్ కోశాధికారి బిర్లా. రమేష్, నారాయణ, జీవన్ సాగర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్ పుస్తకాలు సబ్బులు పేస్టులు పెన్నులు కొబ్బరినూనె మొదలగు వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం యస్ ఐ అంజయ్య, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇ.పోలీస్ రావు, వైస్ చైర్మన్ పరమానంద కుమార్, కోశాధికారి బిర్లా. రమేష్, నారాయణ, జీవన్సాగర్ పాల్గొన్నారు.

## అమరలింగేశ్వర స్వామి దేవస్థాన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కృష్ణదేవరాయ



గురిజాల, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:గురజాల మండలం, దైదా గ్రామంలోని..అమర లింగేశ్వర స్వామి వారి దేవస్థాన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు గారు, గురజాల శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి గారు పాల్గొన్నారు. చైర్మన్ గా కోంద్రు నాగేశ్వరరావు గారితో పాటుగా మరో ఆరుగురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అమర లింగేశ్వరునికి ఎంపీ, ఎమ్మెల్యే గారు విశిష్ట పూజలు నిర్వహించారు.

# ఆటిజం చిన్నారుల కోసం కేంద్రాన్ని ప్రారంభించడం అభినంధనీయం:కృష్ణా జిల్లా కలెక్టర్



విజయవాడ, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: ఆటిజం సమస్యలతో బాధపడుతున్న చిన్నారుకోసం ఆటిజం కేంధ్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ అన్నారు.సోమవారం సినాకిల్ బూమ్స్ నెట్ వర్క్ ఆంధ్ర ప్రదేశ్ లో తన తొలి ఆటీజం థెరఫీ కేంద్రాన్ని విజయవాడ లబ్బీపేటలోని వెంకటేశ్వర పురం లో సోమవారం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో విజయవాడ సెంటర్ లో ఈ కేంద్రం ఏర్పాటు చేయడం అభినంధనీయమని అన్నారు.ఆనంతరం స్థానిక 19 డివిజన్ రెహనా నౌహద్ మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో ఆంధ్రప్రదేశ్ లో ఆటిజం కేంధ్రాన్ని ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. నిర్వాహకులు డాక్టర్ శ్రీజా రెడ్డి సరెపల్లి మాట్లాడుతూ చిన్నారులను వారి కాళ్లపై వారు నిలబడేలా , సమాజంలో ఇతరులతో సమానంగా జీవించగలిగేలా తీర్చిదిద్దేందుకు అవసరమైన వనరులు , నిపుణులతో ఈ కేంద్రాన్ని స్థాపించినట్లు వెల్లడించారు . ఆటిజం బాధితుల కోసం హెల్పైన్ పినాకిల్ నెట్వర్క్ . ఆటిజం బాధితుల దేశవ్యాప్తంగా పనిచేసే నేషనల్ హెల్ప్ లైన్ నంబర్ను అందుబాటులోకి తెచ్చిందనీ910 181 181 అనే ఈ నంబర్కు ఫోన్ చేసి ఆటిజం బాధిత చిన్నారులు సమస్యలను చెప్పి పరిష్కారం పొందవచ్చన్నారు.అంతేకాదు వారికి స్పీచ్ థెరపీ , ఫిజియో థెరపీ , బిహేవియరల్ థెరపీ . ప్రత్యేక విద్య వంటి అవసరాలు తీర్చేందుకు మార్గదర్శనం చేస్తుందని తెలిపారు. 230 కి పైగా దేశాల్లో నాడీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న 80 కోట్ల మందికి పైగా చిన్నారుల మానసిక , శారీరక ఎదుగుదలే లక్ష్యంగా సినాకిల్ నెట్వర్క్ ఈ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కేంద్రంలో చిన్నారుల సంపూర్ణ అభివృద్ధికి కావలసిన అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చారు . వివిధ రకాల థెరపీలు , అత్యాధునిక చికిత్సా విధానాలు , వాటికి కావల్సిన పరికరాలతోపాటు పూర్తి సమయం సేవలందించే డాక్టర్లు , వివిధ రకాల థెరపిస్టులు ఇక్కడ అందుబాటులో ఉన్నారని తెలిపారు.

## వసుధ శ్రీ ఫుడ్ కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన ఎంపీ లావు





మాచర్ల, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:దుర్గి మండలం, ధర్మవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన .. వసుధ శ్రీ ఫుడ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్ ను.. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథిగా ప్రారంభించారు. మిర్చి వంటి పంటలతో వెలుగొందుతున్న పల్నాడు ప్రాంతంలో.. ఇటువంటి కోల్డ్ స్టోరేజ్ లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని . నిర్వాహకులు రైతులకు మంచి సేవలు అందించాలని ఎంపీ లావు సూచించారు . ఈ కార్యక్రమంలో కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల, వారి కుటుంబాలకు ఆరోగ్య సమస్యలు పరిష్కారం కు ప్రాధాన్యత

## రాష్ట్రంలోని 78 ఈఎస్ఐ డిస్పెన్సరీ లలో త్వరలో ఆన్లైన్ సేవా విధానం: మంత్రి జి.జయరామ్



విజయవాడ, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో 2,434 వైద్య సేవలు ఆరోగ్యశ్రీ కింద రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కార్మికుల సంక్షేమం కోసం, ఆరోగ్య భద్రత కల్పించాలనే సంకల్పంతో ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ అన్నారు.సోమవారం విజయవాడలో ని మోడల్ ఈఎస్ఐ డిస్పెన్సరీ లో ఆన్ లైన్ విధానాన్ని మంత్రి జయరామ్, ముఖ్య కార్యదర్శి బి. ఉదయరాణి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జయరామ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సంక్షేమం తో పాటు విద్య కు, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసి, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన వారసుడు గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద 2434 వైద్య సేవలను అందిస్తుందన్నారు. ఆరోగ్యం బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి లో కూడా ముందు ఉంటుందని సీఎం నమ్మకంతో ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా ఈ ఎస్ ఐ డిస్పెన్సరీ ని ఆన్లైన్ చెయ్యడం జరిగిందని, తద్వారా వారి ఆరోగ్యానికి భరోసా ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఆరోగ్యశ్రీ పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 78 ఈ ఎస్ ఐ డిస్పెన్సరీ లను త్వరలోనే ఆన్లైన్ కిందకు తీసుకుని రావడం జరుగుతుంది అని తెలిపారు. వైద్య సేవలు కోసం వొచ్చే కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా పలకరించి వైద్య సేవలు అందించాలని కోరారు. రాష్ట్రంలో రెండు కోట్ల 50 లక్షల మంది కార్మిక కుటుంబాలకు చెందిన వారు ఉంటారని మంత్రి జయరామ్ తెలిపారు. ఈ ఎస్ ఐ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, చికిత్సలు అందిస్తున్నారన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా ఐదు లక్షల రూపాయల వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు.ముఖ్య కార్యదర్శి బి. ఉదయ రాణి మాట్లాడుతూ, ఈ ఏస్ ఐ చరిత్ర లో ఈ రోజు శుభదినం అన్నారు. ఈ విజయవాడ పరిధిలో 43 వేలమంది కార్మికుల, వారి పై ఆధారపడిన లక్ష 50 వేల మంది కుటుంబ సభ్యులకు ఈఏస్ఐ భీమా కింద వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆన్లైన్లో నమోదు చేసుకుని, కార్మికులు వారి సమయాన్ని ఆదాచేసు కోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ధన్వంతరి పథకాన్ని రాష్ట్రంలో ని 78 ఈఎస్ఐ ఆసుపత్రిలో, 4 ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలల్లో అమలు చెయ్యడం జరుగుతుందన్నారు. వైద్య సేవలు అందించే ప్రక్రియ ను ఆన్లైన్ లో నమోదు చెయ్యడం వల్ల వారి ఆరోగ్య డేటా ను భద్రపరచడం చేస్తామన్నారు. మెడికల్ సర్టిఫికెట్ జారీ, తమకు నచ్చిన డాక్టర్ ద్వారా అనుకున్న సమయంలో వైద్యం చేసుకోవచ్చు అని అన్నారు.ఈ సమావేశంలో డైరెక్టర్ ఎల్ ఎస్బియర్ కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రవల్లిక, ప్రాంతీయ సంచాలకులు వి.కాశీ నాథన్, జేడీ(భీమా) డా.జి.జగదీష్ గాంధీ, జేడీలు డా.చంద్రశేఖర్, డా.బి. రవికుమార్, మెడికల్ సూపరింటెండెంట్ లు, ఈఎస్ఐ డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, ఈఎస్ఐ చందాదారులు తదితరులు పాల్గొన్నారు.తొలుత ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆన్లైన్ సేవలు విభాగాన్ని మంత్రి ప్రారంభించి, అక్కడ ఆమెకు చేస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం బిపి ని చెక్ చేయించుకున్నారు.

# వార్డులో పర్యటించిన మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి





నరసరావుపేట, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి 14వ వార్డు ప్రకాష్ నగర్ మరియు ఖభం పాలెం పరిసర ప్రాంతాల్లో పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ నగర్ అజంతా అపార్ట్మెంట్స్ లైన్ వద్ద మంచినీరు సరిగా రావట్లేదని అదేవిధంగా రాత్రివేళ చీకటిగా ఉంటుందని ఒక స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయమని అక్కడి ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా కమిషనర్ ఆ ప్రాంతానికి సంబంధించిన వాటర్ సప్లై వారిని పిలిచి మంచినీరు రేపు ఉదయానికి మంచినీరు అందించే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా స్ట్రీట్ లైట్ ని కూడా కమిషనర్ ఆదేశాల మేరకు ఒక గంట వ్యవధిలోనే స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్పందన పట్ల ప్రజలు కమిషనర్ కి ఫోన్ మెసేజ్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.లిఈ పర్యటనలో భాగంగా వార్డు ప్రాంతాల్లో మున్సిపల్ స్థలాలు ఆక్రమణలకు గురై ఉండడం చూసి సంబంధిత ప్లానింగ్ సెక్రెటరీ పనితీరు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే సదరు సెక్రెటరీ కి మెమో జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మున్సిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బందినీ ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కేటాయించబడిన వార్డులలో ప్రతిరోజు తిరగాలని మీ అక్క ఫోన్ నెంబర్ మీ వార్డు ప్రజల అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉండాలని వారి వద్ద నుండి సమస్య వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించే విధంగా బాధ్యతాయుతంగా పని చేసినప్పుడు మాత్రమే మీ అందరిపై సచివాలయ వ్యవస్థ పై ఒక భరోసా వస్తుందని తెలియజేశారు. ఆ విధంగా పనిచేయని వారిపై ముందుగా షోకాజ్ నోటీసులు ఇచ్చి ఆ తరువాత సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. సదరు కార్యక్రమంలో 14 వ వార్డు ఇన్చార్జి లు వెంకటేశ్వర్ రెడ్డి , తలారి నాని , సచివాలయ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





నరసరావుపేట, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ ''నందమూరి తారక రామారావు'' .తెలుగుజాతి ఆత్మవిశ్వాసాన్ని దేశానికి చాటి చెప్పిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు .నేడు తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జెండా ఎగురవేసి, కీర్తిశేషులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలుతో నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు. ఈ సందర్భంగా డా??చదలవాడ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా చెక్కుచెదరని ప్రజా అభిమానంతో కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీకి బలం కార్యకర్తలు, నాయకులే.పార్టీ ఆరంభించిన నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి పేదలకు కూడు,గూడు,గుడ్డ అందించే పథకాలు ఆరంభించారు బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాల నుంచి యువతరాన్ని రాజకీయాలకు పరిచయం చేశారు.తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకు మహా నాయకుడు నందమూరి తారక రామారావు స్థాపించిన మన తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన తెలుగుదేశ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్ బాబు,నరసరావుపేట,రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు బండరుపల్లి విశేశ్వరావు,వెన్న బలకోటి రెడ్డి,పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు లింగా వెంకటేశ్వర్లు,మెట్టు వెంకటేశ్వర రెడ్డి,పులిమి రామి రెడ్డి,మాజీ ఎంపీపీ మొండితోక రామారావు,మాజీ సంగం డైరీ డైరెక్టర్ మక్కెన ఆంజనేయులు, పెద్దారెడ్డిపాలెం సర్పంచ్ ఇండ్లమూరి రామారావు,మాజీ కౌన్సిలర్లు రావెళ్ల లక్ష్మీ నారాయణ, సంజీవరావు,చంద్రశేఖర్,గడ్డం కరిముల్లా,లీగల్ సెల్ అడ్వొకేట్స్ చెన్నుపాటి నాగేశ్వరరావు, సీతారామాంజనేయులు,గుండాల సురేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, సీనియర్ నాయకులు వల్లెపు నాగేశ్వరరావు,గొట్టిపాటి జనార్దన్ బాబు,మన్నన్ షరీఫ్,కడియాల తాండవ కృష్ణ,చవపాటి సైదవాలి,పులుకురి జగ్గయ్య, ఇమిడిశెట్టి కాశయ్య,ముప్పాళ్ల నాగేశ్వరరావు,రఫీ,శాఖమురి మారుతి,బంగారు,సుభాని,నాగూర్,అనిల్ రాజు,బాషా నియోజకవర్గంలోని ముఖ్య నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ లకు ఘనసన్మానం



చీరాల(ఒంగోలు),మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో,చీరాల మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన జంజనం శ్రీనివాసరావు మరియు వైస్‌చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కౌన్సిలర్లు మామిడాల.రాములు, చీమకుర్తి బాలకృష్ణ దంపతులు, ప్రకాశం జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె బేబీ రాణి డాక్టర్ అమృతపాణి దంపతులకు, రోటరీ సభ్యులు ఘన సన్మానం చేశారు.రోటరీ చైర్మన్ చేతుల మీదగా, ఒలంపిక్ ట్రైనింగ్ క్రీడా కారుడు ఆర్ ప్రదీప్ నాయుడుకి, 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది బి. హేమంత్‌కుమార్, చీరాల గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ సి.ఇ.ఓ వలివేటి మురళీకృష్ణ, మామిడాలశ్రీనివాసరావు, డాక్టర్ ఎంవి.రమణరావు, జి.వై.ప్రసాద్, ఎం.రామారావు, పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకటసురేష్, కరణం శ్రీనివాసబాబు, గుర్రం రాఘవరావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ సహాయకులకు ట్యాబ్ లు పంపిణీ



జగ్గయ్యపేట, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామసచివాలయ వ్యవస్థ లో నూతనంగా నియమించబడిన పశు సంవర్ధక శాఖ సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వా రా మంజూరైన ట్యాబ్ ఫోన్ లను రాష్ట్ర ప్రభుత్వ వి ప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయ భాను పంపిణీ చేశారు. సోమవారం జగ్గయ్యపేట ప ట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కా ర్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జగ్గయ్యపేట, వ త్సవాయి మండలాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో నూతనంగా నియమితులైన 18 మంది పశు సంవర్ధక సహాయకులకు ట్యాబ్ ఫోన్ లను ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడి భవానీ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ వైద్యులు శ్రీను నాయక్, ప్రభు, వైఎస్ఆర్ సీపీ జి ల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు తన్నీరు నా గేశ్వరరావు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నంబూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

## దిశ యాప్ పై అవగాహన




జగ్గయ్యపేటమార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: మహిళలపై జ రుగుతున్న నేరాల నియంత్రణకు రాష్ట్ర పోలీసు శాఖ రూపొందించిన దిశ యాప్ గురించి, స్థానిక వాగ్దేవి క ళాశాల లో ఏర్పాటు చేయబడిన అవగాహన కార్యక్ర మానికి జగ్గయ్యపేట సిఐ చంద్రశేఖరరావు మ రియు జగ్గయ్యపేట ఎస్సై శ్రీ చిన్న బాబు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు మార్గదర్శకాలను తెలియజేశారు. మ హిళలకు ,యువతులకు ఏదైనా ఆపద వస్తే అధైర్య పడక ధైర్యంగా సమస్యని ఎదిరించాలని హితవు ప లికారు. దిశ యాప్ ఏ విధంగా డౌన్లోడ్ చేసుకోవాలి, దాని యొక్క ఉపయోగం, దాని లో గల సమాచారం మొదలగు అంశాలను విద్యార్థిని విద్యార్థులకు తెలి యజేశారు. అంతేగాక అనుమానాస్పద సంఘటన ఎదురైనప్పుడు దిశా యాప్ ను ఏవిధంగా ఉపయో గించాలి, అలాగేఆపద సమయంలో పోలీసు వారి స హాయాన్ని ఏ విధంగా పొందాలి అనే అంశాల గురించి తెలియజేశారు. అనంతరం కాలేజీ యాజమాన్యం సిఐకి ఎస్ఐకి చిరు సన్మానం చేశారు.

## సామూహిక కుంకుమార్చన



పెనుగంచిప్రోలుమార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తి రుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు చిన్న తిరు నాళ్ల మహోత్సవం లో భాగంగా రెండవ రోజు ముత్త యిదువుల తో సామూహిక కుంకుమార్చన కార్యక్ర మాన్ని నిర్వహించిన్న దేవస్థాన కార్యనిర్వాహణ అ ధికారి యన్.వి.యస్.యన్ మూర్తి,ఈకార్యక్రమంలో భక్తులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్క్, సా మా జికదూరని పాటిస్తూ కుంకుమ అర్చన కార్యక్రమని నిర్వాహంచారు.

## డీజే పెట్టాలంటే భక్తులు ఎవరైనా పోలీసు వారి అనుమతి తీసుకోవాలి:ఎస్సై రామకృష్ణ



పెనుగంచిప్రోలు, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: పెనుగంచిప్రోలు గ్రా మంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుప తమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల మహోత్సవంలో ప్ర థమ ఘట్టమైన పుట్టింటి పసుపు కుంకుమ బండ్లు ది :01-04- అనగా గురువారం లైటింగ్ ప్రభ బండ్లు క ట్టుకోవాలి అనుకునే మండలం లోని భక్తులు ఎవరై నా గ్రామ సచివాలయం లోని మహిళా పోలీసుల వ ద్ద భక్తుల కట్టబోయే వాహనము యొక్క పత్రాలు జి రాక్స్, ఎలక్ట్రికల్ ఏఈ సర్టిఫికెట్ లతో పేర్లు నమోదు చేసుకోవాలని, డీజే పెట్టాలనే భక్తులు ఎవరైనా పో లీసు వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఇతరులను రెచ్చగొట్టే ధోరణి లేకుండా ఉండాలని, కో వైడ్ నిబంధనలు పాటించాలని, అసాంఘిక కార్యక్ర మాలు చేయరాదని పెనుగంచిప్రోలు ఎస్ఐ జి రామ కృష్ణ సూచించారు.

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలి..ఎస్.ఐ.హాజరత్తయ్య



రొంపిచర్ల,మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సెకండ్ వేకేసులు విపరీతంగా పెరుగుతున్న కారణంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు లుధరించాలనిఎస్ఐ పి.హాజరత్తయ్యఅన్నారు. స్థానిక చెరువుకట్ట సెంటర్లో సోమవారం కరోనా వైరస్ పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామస్తులకు ప్రయాణికులకు ఎస్ ఐ పి.హాజరత్తయ్య అవగాహన కరోనా వైరస్ పై అవగాహన కల్పించారు. కరోనా వైరస్ నివారణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని అన్నారు. అందులో భాగంగా ప్రజలు అందరూ తప్పనిసరిగా మాస్కు లుధరించాలని అన్నారు. మాస్కులు ధరించకుండా తిరిగేవారిపై గ్రామీణ ప్రాంతాల్లో 500 రూపాయలు పట్టణ ప్రాంతాల్లో 1000 రూపాయలు వసూళ్ళు చేయడం జరుగుతుందని అన్నారు. కరోనా వైరస్ నివారణకు పోలీస్ శాఖకు అది గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. మాస్కులు లేని గ్రామస్తులు ప్రయాణికుల నుండి పోలీసులు అపరాధ రుసుం వసూలు చేశారు.

# ఎన్ టి ఆర్ స్ఫూర్తితో వైకాపా ఆగడాలు సాగనివ్వం:ధూళిపాళ్ల



పొన్నూరు, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీలో మాకు కులాలు లేవు మతాలు లేవు. మేము అంతా ఒకటే కుటుంబం. అది తెలుగుదేశం కుటుంబం.తెలుగుదేశం పార్టీకి చరిత్ర గతిని మార్చిన నేపథ్యం ఉ ంది.రాష్ట్రంలో అనగారిన వర్గాల గొంతుకలలో తెలుగుదేశం పార్టీ పని చేస్తుంది. సంఘసంస్కర్తల మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 40వ వసంతంలోకి అడుగు పెట్టడం హర్షణీయమని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నివాళు లర్పించారు. ఎన్టీఆర్ రగిలించిన స్ఫూర్తి మా లో ఉంది. ఆయన స్ఫూర్తి నింపిన రక్తం నేటికీ మాలో ప్రవహిస్తుంది. ఆనాటి ఎన్టీఆర్ స్ఫూర్తితోనే నేటి వైకాపా ప్రభుత్వ అరాచకాలు, దౌర్జన్యాలపై పోరాటం సాగిస్తాం. వారి రౌడీయిజానికి దౌర్జన్యానికి చరమ గీతం పాడతాం. పొన్నూరు గడ్డపై దౌర్జన్యాలు చేసి అరాచకాలు సృష్టించాలని చూస్తున్న వైకాపా నాయకులు నియోజకవర్గ స్థాయి వ్యక్తులైనా సరే, రాష్ట్ర స్థాయి వ్యక్తులైనా సరే సహించబోమని హెచ్చరిస్తున్నాం. అలాగే అధికార పక్షానికి కొమ్ముకాస్తున్న పోలీసులకు తాము చేసిన తప్పులకు పశ్చాత్తాప పడేలా చేస్తామని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని అరాచకాలను తప్పిదాలను ఎత్తి చూపుతుంటే మాకు కులం అంటకట్టాలని చూడటం వైకాపా నాయకుల భావ దారిద్ర్యానికి నిదర్శనం. సోమవారం తెలుగుదేశం పార్టీ 40 వ వార్షికోత్సవం సందర్భంగా పొన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసినారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తదనంతరం ఐలాండ్ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తదనంతరం ఐలాండ్ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.అనంతరం భావ గంభీరంగా సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో లో తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రురామారావు, పఠాన్ అహమ్మద్ ఖాన్, బండ్లమూడి బాబురావు, టి.లక్ష్మీనారాయణ చౌదరి, తదితర కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ఐ చిన్నబాబు




జగ్గయ్యపేటమార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:పట్టణలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ట్రాలీ ఆటో వర్కర్స్ యూ నియన్ ( ఏఐటియు సి ) ఆధ్వర్యంలో ప్రజల దాహా ర్తిని తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎ స్సై చిన్నబాబు ప్రారంభించారు. ఎండ వేడిమి అధికం గా ఉండటం తో ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీ ర్చడం కోసం ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటి యు సి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించటం మంచి పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి జూన్ బోయిన శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ నాయకులు అంబోజి శివాజీ, నాయకు లు పోతుపాక వెంకటేశ్వర్లు, యూనియన్ గౌరవా ధ్య క్షులు వద్దగిరి ఏడుకొండలు , అధ్యక్షులు షేక్ అబ్దుల్ కరీం , ఉపాధ్యక్షులు, కార్యదర్శి నాగిశెట్టి ఆంజనే యులు, బత్తుల ధనకోటి ,నెమలి ఆదాం, యూనియ న్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ లావు,ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట మండలం, ఇసప్పాలెం గ్రామంలో అంగరంగ వైభవంగా మొదలైన.. శ్రీ మహం కాళీ అమ్మవారి తిరునాళ్ళ వేడుకలో..నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , నరసరావుపేట శాసన సభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మూడు రోజులు జరిగే ఈ తిరునాళ్ళ వేడుకల్లో భాగంగా మొదటి రోజు అయిన సోమవారం ఎంపీ , ఎమ్మెల్యే పాల్గొని.. అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మ వారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, పాడి పంటల తో తులతూగా లని ఎంపీ, ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. కరోనా పరిస్థితులు పూర్తిగా తొలగిపోయి మంచి జరగాలని కోరారు.

## యథేచ్ఛగా నల్ల మట్టి రవాణా



పొన్నూరు,మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:పొన్నూరు మండల పరిధిలోని మాచవరం నుండి చింతలపూడి గ్రామాల మధ్యలో యథేచ్ఛగా నల్ల మట్టిని అక్రమంగా ట్రాక్టర్ లో తరలిస్తున్నారు. నిబంధనలు పాటించకుండా ఎటువంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమంగా నల్ల మట్టిని తవ్వకాలు చేసి జేబులు నింపుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కోరుతున్నారు.అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాల్సిన సంబంధిత రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవటంతో అక్రమార్కుల ఆగడాలు మూడు పూవ్వులు ఆరు కాయలు చందనంగా సాగుతుంది. ట్రాక్టర్ లో మట్టి తరలించే సమయంలో ట్రాక్టర్ పై పట్టాలు కట్టకపోవటంతో వెనుక వచ్చే వాహనదారుల కళ్లలో మటి పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిచి అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ఆశయం

మర్రిపాడు మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి:మర్రిపాడు మండల ప్రజలందరూ ఆరోగ్యంగా పది కాలాలపాటు సుభిక్షంగా ఉండాలన్నదే మా ఆశయమని మర్రిపాడు ఎస్ ఐ పి వీరనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆటో స్టాండ్ వద్ద ఆటోడ్రైవర్లకు కరోనా సెకండ్ వే పై అవగాహన కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలతో మమేకమై ఉండే ఆటో డ్రైవర్లు విధిగా మాస్కు ధరించి సామాజిక దూరాన్ని పాటిస్తూ శానిటైజర్ లతో ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ఎలాంటి గొడవలు లు తగాదాలు లేకుండా చూసుకోవడంతో పాటు కరోనా కూడా ప్రజల దరిదాపులకు కూడా రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మాపై ఉందని అందుకే అందరికీ అన్ని విధాలుగా పదేపదే సలహాలు సూచనలు ఇస్తున్నామని వాటిని పాటిస్తే ఆరోగ్యం మీ వెంట ఉన్నట్టేనని ఆయన తెలిపారు. ఆటో డ్రైవర్లు డబ్బు సంపాదన కన్నా ఆరోగ్యమే మిన్న అన్న ఈ సూచనను గుర్తించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కరోనా కేసుల ఉధృతి నేపథ్యంలో కోవిడ్ నిభంధనలు పాటించండి:రూరల్ ఎస్పీ విశాల్ గున్ని



నరసరావుపేట, మార్చి 29, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్లో కరోనా ప్రభావం రోజు రొజుకీ పెరుగుతున్న దృష్ట్యా ప్రజలందరూ స్వీయ జాగ్రతలు పాటించాలని ఎస్ రూరల్ ఎస్పీ విశాల్ గున్ని పిలుపునిచ్చారు. నరసరావుపేట లోని మల్లమ్మ సెంటర్ లో మాస్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ విశాల్ గున్ని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే సంబంధిత శాఖలను తగు చర్యల నిమిత్తం సమాయత్తం చేసినట్లు వారు తెలిపారు. పెరుగుతున్న కరోనా కేసుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్న దరిమిలా నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయదలిచామని, అందు నిమిత్తం పోలీసు శాఖ కు ప్రజలందరూ సహకరించ వలసిందిగా పోలీస్ శాఖకు అభ్యర్థించారు. కరోనా నియంత్రణకు సంబంధించిన నియమాల గురించి ప్రజలకు తెలియ పరచడానికి తగిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఎన్ఫోర్స్మెంట్ కొరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మాస్కులు ధరించని వారికి, కోవిడ్ నియమావళి పాటించని వారికి పెద్ద మొత్తం లో జరిమానాలు విధించేలా ఆదేశాలు ఇచ్చామని ఎస్పీ తెలిపారు.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయ వద్దని, నిత్యావసరాల కొరకు మరియు అత్యవసర సందర్భాలలో మాత్రమే బయటకు రావాలని ప్రజలను కోరారు. ఫంక్షన్స్, పార్టీలు వంటి వాటిని సాధ్యమైనంత తక్కువ మందితో జరుపుకోవడం లేదా వీలుంటే కొన్ని రోజులు వాయిదా వేసుకోవడం ఉత్తమమన్నారు.ఒక వేళ బయటకి వస్తే తప్పనిసరిగా మాస్కులు ధరించడం, సానిటైజర్ వాడటం, భౌతిక దూరం పాటించటం మున్నగు నియమాలు అలవాటుగా మార్చుకోవాలని వారు సూచించారు. దుకాణాదారులు సైతం వినియోగదారులు భౌతిక దూరం పాటించే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు పాఠశాలలు, కళాశాలల్లో భౌతిక దూరం ఉండేలా విద్యార్థులను కూర్చోబెట్టాలని, విద్యార్థులు కోవిడ్ నియమాలు ఖచ్చితంగా పాటించేలా చూడాలని పాఠశాల, కళాశాల యాజమాన్యాలు, విద్యా సంస్థల అధికారులకు సూచించారు.ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ కలిగి ఉండి, కరోనా వ్యాప్తిని నియంత్రించాలని, సమాజ హితం కోసం పోలీస్ వారు చేపడుతున్న చర్యలకు ప్రజలు తమ సహకారం అందించాలని రూరల్ ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డిఎస్పీ, రూరల్ సీఐ, 2 టౌన్ సీఐ ,ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

# రవితేజ సరసన మరోసారి.. నిజమేనా ?



మాస్ మహరాజా రవితేజ నక్కిన త్రినాధరావు దర్శకత్వంలో ఓ ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ చేస్తున్న సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటించబోతున్నారట. వారిలో ఒక హీరోయిన్ గా రాశి ఖన్నాను ఫైనల్ చేశారని సమాచారం. ఇప్పటికే బెంగాల్ టైగర్ సినిమాలో రవితేజతో రాశి ఖన్నా కలిసి నటించింది. ఇప్పుడు మరోసారి రవితేజతో రాశి ఆడిపాడనుంది. ఇక ఈ సినిమాలో రవితేజ క్యారెక్టరైజేషన్ మంచి కామెడీ టైమింగ్ తో ఉ ంటుందని తెలుస్తోంది. ఎలాగూ త్రినాధరావ్ నక్కిన కామెడీని బాగా హ్యాండిల్ చేస్తాడు. ఆయన గత చిత్రాలు కూడా 'సినిమా చూపిస్తా మామ' 'నేను లోకల్ వంటి సినిమాలు మంచి ఎంటెర్టైమెంట్ తో సాగిన విషయం తెలిసిందే. అదేవిధంగా రవితేజ కామెడీ టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కేవలం తన మాడ్యులేషన్ తోనే అద్భుతమైన కామెడీని పండించగలడు. మరి రవితేజ %-- % త్రినాథరావ్ కలయికలో ఎలాంటి కామెడీ వస్తోందో చూడాలి.

# వకీల్ సాబ్ పై ఆ నలుగురు ప్రభావం ఎంత?




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటించిన వకీల్ సాబ్‌కి ఇప్పటివరకూ ప్రచారం పరంగా ఆశించినంత హైప్ లేదు. అయితే దీనిని అధిగమించేందుకు ప్రీరిలీజ్ వేడుకలు ట్రైలర్ వేడుకలు అంటూ హంగామా సృష్టించనున్నారు. ఇకపోతే తెలుగు రాష్ట్రాలు విదేశాల్లో బెనిఫిట్ షోలు.. స్పెషల్ షోల పేరుతో భారీ వసూళ్లు సాధించాలని టార్గెట్ చేశారు. అయితే వకీల్ సాబ్ కి వేరే హీరోలు వారి నటించిన సినిమాల నుంచి పోటీ ఉ ండదా? అంటే.. వివరాల్లోకి వెళ్లాలి. వకీల్ సాబ్ తో పాటు పలు చిత్రాలు ఏప్రిల్ మొదటి వారంలో రిలీజ్ క్యూలో ఉన్నాయి. ఇప్పటికే గోపిచంద్ నటించిన సీటీమార్ రిలీజ్ వాయిదా పడింది. ఏప్రిల్ తొలి వారంలోనే ఈ సినిమా విడుదలవుతుందని అంచనా. కింగ్ నాగార్జున నటించిన వైల్డ్ డాగ్ ఏప్రిల్ 2న విడుదలవుతోంది. అలాగే డబ్బింగ్ చిత్రాలు యువరత్న- సుల్తాన్ కూడా ఏప్రిల్ తొలి వారంలోనే రిలీజవుతున్నాయి. నాని టక్ జగదీష్ వకీల్ సాబ్ రిలీజైన రెండు వారాల వరకూ థియేటర్లలోకి రాదు. పవన్ తో పాటు నాగార్జున.. గోపిచంద్ సినిమాలు థియేటర్లలో ఉ ంటాయి. కానీ పవన్ క్రేజు ముందు ఇంకేవీ నిలబడవు అన్నది తెలిసిన వ్యవహారమే. అలాగే వకీల్ సాబ్ కి లాంగ్ వీకెండ్ అదనపు ప్రయోజనం. వైల్డ్ డాగ్ రిలీజై వారం పాటు ఆడాకే వకీల్ సాబ్ వస్తోంది కాబట్టి ఆ మేరకు వసూళ్ల షేరింగ్ సమస్య లేదు. సుల్తాన్ డబ్బింగ్ చిత్రం .ఇది వకీల్ సాబ్ పై ఎలాంటి ప్రభావం చూపదు. ఆ విధంగా వకీల్ సాబ్ కు అంతా కలిసొచ్చే పరిణామాలే కనిపిస్తున్నాయి. భారీగా టిక్కెట్లు రేట్లు పెంచి బెనిఫిట్ షోలు స్పెషల్ ప్రీమియర్లకు పెద్ద రేటుతో టిక్కెట్టు ధరలు నిర్ణయించారు కాబట్టి అదంతా కలిసొచ్చేదే. తొలి వీకెండ్ రికార్డులు నమోదయ్యే అవకాశం ఉందని పవన్ అభిమానులు అంచనా వేస్తున్నారు.

# తమన్నా '11త్ అవర్' వెబ్ సిరీస్ టీజర్..!




కరోనా లాక్ డౌన్ సమయంలో ఓటీటీల సందడి ఎక్కువ అవడంతో స్టార్ హీరోహీరోయిన్లు సైతం వెబ్ సిరీస్ లలో నటించడానికి ముందుకొచ్చారు. స్టార్ హీరోయిన్ మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా కూడా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కోసం 'నవంబర్ స్టోరీస్' అనే సిరీస్ లో నటించింది. ఈ క్రమంలో తెలుగు ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ 'ఆహా' కోసం "11త్ అవర్" అనే వెబ్ సిరీస్ చేసింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు ఈ సిరీస్ ని రూపొందించాడు. తాజాగా '11త్ అవర్' టీజర్ ను యూనిట్ సభ్యులు విడుదల చేశారు. తమన్నా ఈ సిరీస్ లో కార్పొరేట్ కంపెనీని ని నడిపే అరాత్రికా రెడ్డి అనే అమ్మాయిగా కనిపిస్తోంది. అయితే కుటుంబ సభ్యులు - స్నేహితులు - శత్రువులు ఆమె ఆ కంపెనీని నిర్వహించలేదనే భావనతో ఉన్నట్లు టీజర్ చూస్తే అర్థం అవుతోంది. పురుషాధిక్యత ఉన్న రంగంలోకి దిగిన యువతి.. ఆ పోటీని శత్రువులను తట్టుకొని ఎలా పోరాడి నిలబడింది అనేది ఈ కథ. 'చక్రవ్యూహంలో చిక్కుకున్నప్పుడు దారి వెతికితే దొరకదు.. క్రియేట్ చేయాల్సి వస్తుంది' అని డైలాగ్ '11త్ అవర్' నేపథ్యాన్ని తెలియజేస్తోంది. ఈ కార్పొరేట్ డ్రామాలో తమన్నా రిజర్వ్ గా ఉండే పాత్రలో అలరించనుందని తెలుస్తోంది. ఈ ఒరిజినల్ సిరీస్ లో అరుణ్ ఆదిత్ - వంశీ కృష్ణ - రోషిణి ప్రకాష్ - జయప్రకాష్ - శత్రు - మధుసూదన్ రావు - పవిత్ర లోకేష్ - అనిరుధ్ బాలాజీ - శ్రీకాంత్ అయ్యంగార్ - వినయ్ - ప్రియా బెనర్జీ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ప్రదీప్ ఉప్పలపాటి ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. "11త్ అవర్" సిరీస్ 'ఆహా' యాప్ లో ఏప్రిల్ 9 నుంచి స్ట్రీమింగ్ కానుంది.

# రకుల్.. మంచు లక్ష్మి 'ఫిట్నెస్' హోలీ

టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్.. మంచు లక్ష్మి.. తాప్సి మరికొందరు మంచి స్నేహితులు. వీరికి ఫిట్నెస్ పై ఉన్న శ్రద్ధ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎన్నో ఫిట్నెస్ కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్న వీరు తాజాగా మరో విషయంలో అందరికి ఆదర్శంగా నిలిచారు. హోలీని ఆరోగ్యవంతంగా జరుపుకునేందుకు వీరు చేసిన ప్రయత్నం సోషల్ మీడియా లో అభినందనలు పొందుతోంది. ఇలాంటి సమయంలో మీరు చేసిన పని నిజంగా అభినందనీయం అంటూ ప్రముఖులు కూడా అభినందిస్తున్నారు. హోలీని ప్రత్యేకంగా జరుపుకునేందుకు చాలా ప్లాన్ చేశాం. కానీ కరోన మళ్ళీ పెరిగిన కారణంగా కొత్తగా హోలీ జరుపుకోవాలని భావించాం.



అందుకే తెల్లవారుజామున 4 గంటలకే ట్రెక్కింగ్ కు వచ్చాము. ఆ సమయంలో చంద్రుడు మరియు ఉదయించే సూర్యుడిని కూడా చూశామంటూ మంచు లక్ష్మి మరియు రకుల్ లు చెప్పుకొచ్చారు. వీరిద్దరితో పాటు మరి కొందరు కూడా హోలీని ఇలా హెల్దీ గా మార్చుకునేందుకు ప్రయత్నించారు. కరోన మహమ్మారి నుండి దూరం ఉండాలంటే ఈ ఒక్క ఏడాదికి ఇలా మీరు కానిచ్చేయండి.

# బాలయ్యను ఢీకొట్టబోతున్నది అతనే!



నందమూరి ఫ్యాన్స్ బీబీ-3 కోసం ఎంతగా వెయిట్ చేస్తున్నారో వాళ్లకు మాత్రమే తెలుసు. కానీ.. ఇప్పటి వరకూ టైటిల్ అనౌన్స్ చేయకుండా.. వాళ్లను ఊరిస్తూనే ఉన్నాడు దర్శకుడు బోయపాటి. ఆఖరికి రిలీజ్ డేట్ కూడా ఏనాడో ప్రకటించినప్పటికీ.. పేరు మాత్రం రివీల్ చేయడం లేదు. ఈ మోస్ట్ అవైటెడ్ సినిమా టైటిల్ ను మహా శివరాత్రి సందర్భంగా ప్రకటిస్తారనే ప్రచారం సాగింది. కానీ.. శివరాత్రి దాటిపోయి చాలా రోజులు అయినప్పటికీ.. ఇంకా టైటిల్ మాత్రం ప్రకటించలేదు. అయితే.. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం.. ఉగాదికి ఈ సినిమా టైటిల్ ను అనౌన్స్ చేస్తారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ఈ చిత్రానికి సంబంధించిన మరో సమస్య చాలా కాలంగా పెండింగ్ లో ఉంది. అదే.. మెయిన్ విలన్ సెలక్షన్. బీబీ-3లో చాలామంది విలన్లు ఉన్నారని సమాచారం. వారిలో పలువురిని సెలక్ట్ చేసినప్పటికీ.. మెయిన్ విలన్ ఎవరన్నది మాత్రం కన్ఫాం కాలేదు. పలువురిని అప్రోచ్ అయినప్పటికీ.. కుదర్లేదు. దీంతో.. చివరకు కోలీవుడ్ స్టార్ శరత్ కుమార్ ను ఫైనల్ చేసినట్టు సమాచారం. గతంలో బోయపాటి సినిమాలో నటించారు శరత్ కుమార్. ఆ సాన్నిహిత్యంతోనే విలన్ పాత్రకు ఓకే చెప్పారని తెలుస్తోంది. బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబి నేషన్లో రాబోతున్న మూడో చిత్ర మిది. ఇప్పటి వరకూ వచ్చిన సింహా లెజెండ్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడంతో ఈ చిత్రంపై అభిమా నులో భారీ అంచనాలు నెలకొన్నా యి. ద్వారకా క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి.. థమన్ సంగీతం అందిస్తున్నారు. సమ్మర్ లో స్లాట్ బుక్ చేసిన ఈ చిత్రాన్ని మే 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# ప్రభాస్.. దీపికా మూవీ ఇంట్రెస్టింగ్ అప్డేట్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుసగా పాన్ ఇండియా సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉన్నాడు. ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న ఆదిపురుష్ మరియు సలార్ సినిమాల కంటే ముందే ప్రకటించిన నాగ్ అశ్విన్ మూవీ మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. అద్భుతమైన సోషియో ఫాంటసీ కథతో వైజయంతి బ్యానర్ లో రూపొందబోతున్న ఈ సినిమా షూటింగ్ ను జులై లో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభాస్ మరియు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే జంటగా అమితాబ్ ముఖ్య పాత్రలో నటించబోతున్న ఈ సినిమా లోని మెజార్టీ షూటింగ్ ను రామోజీ ఫిల్మ్ సిటీ లో నిర్వహించబోతున్నారట. భారీ ఖర్చుతో ఫిల్మ్ సిటీలో సెట్టింగ్ లు వెయిస్తున్నారు. ఇప్పటికే ఆ పని జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. విజువల్ వండర్ గా సినిమా ను తీర్చి సిద్దేందుకు గాను మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ హాలీవుడ్ టెక్నీషియన్స్ ను రప్పిస్తున్నాడట. వచ్చే ఏడాది చివరి వరకు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు.



దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం

SNEHA MACS Ltd.
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 20 YEARS CELEBRATIONS

స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.

సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)

డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS
ఛైర్మెన్

ఎస్. రామకృష్ణ
మాక్స్ ప్రెసిడెంట్
9133312134

రండీ...! త్వర పడండీ...!

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com